

# MPEDA

వార్తాలేఖ

సంపుటి 1/ సంచిక 6/ జూన్ 2018

పేజీ 8

ఉత్పత్తికి సిద్ధమైన బ్లాక్ కామ్

పేజీ 17

ఫ్యాబ్రికేషన్ ఆఫ్ స్క్వేర్ మెడ్ కాడ్ ఎండ్ పై శిక్షణ"

పేజీ 21

బహుళ జాతుల ఆక్వాకల్చర్ కాంప్లెక్స్ ప్రారంభించనున్న ఎంపెడా

ISSN 0245-7059

# విషయసూచిక

సంపుటి 1/ సంచిక 6/ జూన్ 2018

ఫోకస్



08 ఉత్పత్తికి సిద్ధమైన బ్లాక్ క్లామ్



03 సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై సమీక్ష వివరాలు





18 'సముద్రంలో మత్స్యకారుల భద్రత' అవగాహన



21 బహుళ జాతుల ఆక్వాకల్చర్ కాంప్లెక్స్ ప్రారంభించనున్న ఎంపెడా



17 "ఫ్యాబ్రికేషన్ ఆఫ్ స్క్వేర్ మెష్ కాడ్ ఎండ్" పై శిక్షణ



19 రొయ్యల పెంపకాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఎంపెడా విస్తరణ



27 2017 లో పెరిగిన సముద్ర చేపల ఉత్పత్తి. ఏడాదిలో 5.6 శాతం పెరిగింది

ఇందులో ప్రచురితం అయ్యే అంశాలన్నీ రచయితలకు సంబంధించిన అభిప్రాయాలు మాత్రమే. ఎంపెడా సూచనలుగా భావించవద్దు. ఈ ప్రచురణ యొక్క వ్యాసాలలో సమాచార ఖచ్చితత్వానికి బాధ్యత రచయితలకే ఉంటుంది మరియు ఎంపెడా లేదా ఎడిటోరియల్ బోర్డు బాధ్యత వహించదు.

# ఎంపెడా

సంపుటి 1/ సంచిక 6/ జూన్ 2018, న్యూస్ లెటర్



**ఎడిటోరియల్ బోర్డు**

**శ్రీ.టి. దోలాశంకర్ ఐఓఎఫ్ఎస్**
డైరెక్టర్ (ఎం)

**శ్రీ.బి.శ్రీకుమార్**
సెక్రటరి

**శ్రీమతి. ఆశా సి. పరమేశ్వరన్**
జాయింట్ డైరెక్టర్(క్యూ.సి.)

**శ్రీ.పి. అనిల్ కుమార్**
జాయింట్ డైరెక్టర్ ( ఆక్వా)

**శ్రీ.కె.ఐ.ప్రేమ్ దేవ్**
డిప్యూటీ డైరెక్టర్ (ఎం.పి.)

**డాక్టర్. టి.ఆర్.గిబిన్ కుమార్**
డిప్యూటీ డైరెక్టర్ ( డిఇవి అండ్ ఏ&ఐ/పి)

**ఎడిటర్**
డాక్టర్. ఎం.కె.రామ్ మోహన్

**జాయింట్ డైరెక్టర్ (ఎం)**
అసిస్టెంట్ ఎడిటర్

**శ్రీమతి. కె.ఎమ్. దివ్య మోహనమ్**
సీనియర్ క్లర్క్

**ఎడిటోరియల్ సపోర్ట్**
బివరల్డ్ కార్పొరేట్ సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
166, జవహార్ నగర్, కడవంత్ర కొచ్చి, కేరళం,
ఇండియా 682020, ఫోన్: 04842206666, 2205544
www.bworld.in, life@bworld.in

లేఅవుట్
**రాబి యాంబడి**






ప్రింటింగ్ మరియు పబ్లిషింగ్
శ్రీ. బి.శ్రీకుమార్, సెక్రటరీ
ది మరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ అథారిటీ
(భారత ప్రభుత్వ వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ)
ఎంపడా, హౌస్, పనంపల్లి అవెన్యూ, కొచ్చి – 682036,
ఫోన్: : +91 484 2311979
పబ్లిషింగ్
ఎంపెడా హౌస్, పనంపల్లి అవెన్యూ, కొచ్చి – 682036
ప్రింటింగ్
ప్రింట్ ఎక్స్ ప్రెస్, 44/1469A, అశోకా రోడ్, కాలూర్ ,
కొచ్చి 682 017




## ఈ సంచికలో

**డాక్టర్. ఏ. జయతిలక్,**
ఐఏఎస్ ఛైర్మన్

**మిత్రులారా,**

2017–18లో దేశం మరియు ఎగుమతి చేసిన సముద్ర ఉత్పత్తులు పరిమాణం మరియు విలువ పరంగా చేరుకున్న కొత్త ఎత్తులకు చేరింది. ఇది పాఠకులకు తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఎగుమతిదారులు 13,77,244 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తులు ఎగుమతి చేశారు. US $ 7.08 బిలియన్ల విదేశీ ఆదాయాన్ని ఆర్జించారు. ఆయా దేశాల నుండి గట్టి పోటీ ఉంది. ప్రపంచవ్యాప్తంగా రొయ్యల ధరల తగ్గుతున్నాయి. ఈయూ మరియు జపాన్ మార్కెట్లలో యాంటీబయాటిక్ అవశేషాలకు సంబంధించిన సమస్యలున్నాయి. ఇలాంటి ప్రతికూలతల మధ్య ర్యాలీ ప్రశంసనీయం. ఎగుమతులను సులభతరం చేయడంలో సకాలంలో ఎంపిఇడిఏ ఎంతో సహకరించింది. ఎగుమతులకు సంబంధించిన గణాంకాల వివరాలు సంచిక లోపలి పేజీలలో ఇవ్వబడ్డాయి.

దేశంలోని సముద్ర చేపల ఉత్పత్తి కూడా గత సంవత్సరంతో పోల్చితే 2017 లో 5.6 శాతం వరకూ మళ్లీ రికవరీ అయింది. సీఎంఎఫ్ఆర్ఐ యొక్క అంచనాల ప్రకారం ప్రధాన ఉత్పత్తి కేంద్రాల్లో 3.83 మిలియన్ టన్నుల సముద్ర చేపల ఉత్పత్తి సాధించినట్టు నివేదికలు సూచిస్తున్నాయి.

వ్యాపారం ఇలా ఉంటే.. యుఎస్ఏ నుండి దిగుమతి అయ్యే ఆర్టెమియాక్రిస్ట్ పై 15 ఆగస్టు 2018 నుండి అధికంగా 15శాతం వరకూ పన్ను విధించాలని భారతదేశం నిర్ణయించింది. ఇది రొయ్యల విత్తనోత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. మరియు ఎగుమతి మార్కెట్లో రొయ్యల ధరలపై ప్రభావితం చూపిస్తుంది.

కొచ్చి సమీపంలోని వల్లర్పాడమ్ వద్ద ఉన్న బహుళ జాతుల ఆక్వాకల్చర్ కాంప్లెక్స్ రైతులు మరియు హేచరీ ఆపరేటర్ల కోసం తన సేవలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. 8.5 ఎకరాలలో విస్తరించి ఉన్న ఇందులో వాణిజ్యపరంగా కీలకమైన బ్లాక్ టైగర్ రొయ్యలు, ఆసియా సీబాస్, పోంపానో, కోబియా, జన్యుపరంగా మెరుగైన తిలాపియా (జిఫ్ట్), మడ్ పీత మొదలైన ఉత్పత్తుల సీడ్ ఉత్పత్తి చేస్తుంది. మల్టీ జాతుల ఆక్వాకల్చర్ కాంప్లెక్స్ సరఫరా చేసే అధిక నాణ్యత గల బ్లాక్ టైగర్ విత్తనాలు రైతులకు వరం. కేరళ మరియు సమీప రాష్ట్రాల్లో రొయ్యల పెంపకం కార్యకలాపాలను పునరుద్ధరించడానికి మంచి అవకాశమని ఆశిస్తున్నాను.

దేశీయ మార్కెట్లో చేపలు మరియు రొయ్యలు ఉత్పత్తుల్లో కాలుష్య కారకాలున్నాయ్ను నివేదికలు నివేదికలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఎంపెడా ఈ సమస్యకు ప్రాముఖ్యతనిస్తుంది. ఎగుమతులు మరియు దేశీయ మార్కెట్ చైన్ సరఫరా చేస్తున్న రొయ్యలు మరియు చేపల విషయంలో రాజీ పడకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. చేపల ఎగుమతిదారులు మరియు రైతులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుంది.

ధన్యవాదాలు

# సముద్రఉత్పత్తుల ఎగుమతులపై సమీక్ష

2017-18 ఆర్థిక సంవత్సరంలో 7.08 బిలియన్ డాలర్ల విలువైన 13,77,244 మెట్రిక్ టన్నుల మత్స్య సంపదను భారతదేశం ఎగుమతి చేసింది. ఎగుమతుల పరిమాణం మరియు విలువలో ఆల్ టైమ్ రికార్డ్ నెలకొల్పింది. గత సంవత్సరం మాదిరిగానే యుఎస్ఎ మరియు సౌత్ ఈస్ట్ ఆసియాలు ప్రధాన మార్కెట్లుగా కొనసాగాయి. ఫ్రోజెన్ రొయ్యలే ఎగుమతుల్లో కీలకపాత్ర పోషించాయి. తరువాత స్థానంలో ఫ్రోజెన్ చేపలున్నాయి.

**టేబుల్ 1. సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 2017 - 2018 ,2016 – 2017 మధ్య వ్యత్యాసం**

| ఎగుమతుల వివరాలు | 2017- 18 | 2016- 17 | పెరుగుదల % |
|---|---|---|---|
| టన్నుల్లో పరిమాణం | 13,77,244 | 11,34,948 | 21.35 |
| రూ.కోట్లలో విలువ | 45,106.89 | 37,870.90 | 19.11 |
| యూఎస్ డాలర్లలో మిలియన్స్ | 7,081.55 | 5,777.61 | 22.57 |
| యూనిట్ విలువ (యూఎస్‌డీ/కిలో) | 5.14 | 5.09 | 1.01 |

మొత్తం ఎగుమతుల్లో సగటు యూనిట్ విలువ గత ఏడాది ఇదే కాలంలో 5.09 డాలర్లగా ఉంది. ప్రస్తుత ఏడాది ఇది 5.14 డాలర్లకు పెరిగింది. అయితే, ఫ్రోజెన్ రొయ్యల యూనిట్ విలువ గత సంవత్సరంతో పోలిస్తే కిలోకు 0.01 డాలర్లు క్షీణించింది. (రొయ్యలు మొత్తం ఎగుమతుల్లో 68.46% విలువను కలిగి ఉన్నాయి).

## ఎగుమతుల్లో ప్రధాన ఉత్పత్తులు

ఫ్రోజెన్ రొయ్యలు పరిమాణం మరియు ఆదాయపరంగానూ ఎగుమతుల్లో ప్రధాన ఉత్పత్తిగా నిలిచింది. 41.10% వాటాతో అగ్రస్థానంలో ఉంది. మొత్తం ఆదాయంలో 68.46% వాటా సొంతం చేసుకుంది. పరిమాణంలో 30.26%, ఆదాయంలో 30.10% వృద్ధి నమోదుచేసింది.


2017-18లో రొయ్యల మొత్తం 4,848.19 మిలియన్ డాలర్ల విలువైన 5,65,980 మెట్రిక్ టన్నులు ఎగుమతి అయ్యాయి. ఫ్రోజెన్ రొయ్యలకు యుఎస్ఎ అతిపెద్ద మార్కెట్ (2,25,946 మెట్రిక్ టన్నులు)గా ఉంది. తరువాత ఆగ్నేయాసియా (1,59,145 మెట్రిక్ టన్నులు), యూరోపియన్ యూనియన్ (78,426 మెట్రిక్ టన్నులు), జపాన్ (33,828 మెట్రిక్ టన్నులు), మధ్యప్రాచ్య దేశాలు (23,441 మెట్రిక్ టన్నులు), చైనా (13,107 మె.ట.) ఇతరులతో పాటు (32,087 మె.ట.) ఉన్నాయి.

2017-18లో వాన్నమీ రొయ్యల ఎగుమతి 3,29,766 మెట్రిక్ టన్నుల నుండి 4,02,374 మెట్రిక్ టన్నులకు మెరుగుపడింది. పరిమాణంలో 22.02% మరియు ఆదాయంలో అమెరికా డాలర్లలో 24.74% వృద్ధి నమోదు చేసింది. ఎగుమతి చేసిన మొత్తం వన్నమీ రొయ్యలలో 52.84% యుఎస్ఎకు, తరువాత 21.03% ఆగ్నేయాసియా దేశాలకు, 11.31% ఈయూ కు, 4.67% జపాన్ కు ఎగుమతి అయ్యాయి. 3 % మధ్యప్రాచ్యానికి, 1.35% చైనాకు మరియు 5.80% ఇతర దేశాలకు ఎగుమతి చేయబడ్డాయి. బ్లాక్ టైగర్ రొయ్యలకు జపాన్ ప్రధాన మార్కెట్ గా ఉంది. విలువ పరంగా 43.18% వాటాతో, యుఎస్ఎ (20.07%) మరియు సౌత్ ఈస్ట్ ఆసియా (17.38%) ఉన్నాయి.

ఫ్రోజెన్ ఫిష్ రెండవ అతిపెద్ద ఎగుమతి ఉత్పత్తిగా ఉంది. ఇది పరిమాణంలో 25.64% మరియు ఆదాయంలో (యూఎస్‌డీ)

# మార్కెటింగ్ న్యూస్

చిత్రం 1. ఎగుమతుల విలువ: 2017-18 (యూఎస్ డాలర్లలో)




10.35% గా ఉంది. ఫ్రోజెన్ చేపల ఎగుమతి ఆదాయపరంగా 9.03% సానుకూల వృద్ధిని చూపించింది. అయితే, యూనిట్ విలువ 2016-17లో 2.27 యూఎస్ డాలర్ / కిలో నుండి 2017-18లో 8.39% తగ్గి 2.08 యూఎస్ డాలర్ / కిలో కి చేరుకుంది.

ఫ్రోజెన్ స్క్విడ్ ఎగుమతులు కూడా పరిమాణంలో 1.51% పెరిగాయి. కానీ రూపాయిల్లో 4.79% డాలర్లలో 0.93% ఆదాయం వరుసగా తగ్గాయి. యూనిట్ విలువ 2.40% పడిపోయింది. దీని వల్ల ఆదాయం పడిపోయింది.

ఐస్ లో ఉంచిన ఉత్పత్తులు వరుసగా 38.71%, 15.90% మరియు 12.27% తగ్గాయి. ఆదాయం క్షీణించింది.

ఫ్రోజెన్ కటిల్ ఫిష్ ఎగుమతుల్లో సానుకూలత ఉంది. పరిమాణంలో 9.26% రూపాయి విలువలో 21.19% మరియు డాలర్ల ఆదాయంలో 26.35% వృద్ధిని నమోదుచేసింది. యూనిట్ విలువ కూడా 15.64% మెరుగుపడింది.

ఎండు చేపల ఉత్పత్తుల్లో పరిమాణం మరియు రూపాయి విలువలో 45.73% మరియు 19.57% సానుకూల వృద్ధిని చూపించాయి. కాని యూఎస్ డాలర్ పరంగా 18.14% తగ్గాయి. యూనిట్ విలువ కూడా 43.83% తగ్గింది.

లైవ్ ఉత్పత్తుల ఎగుమతులు 4.93% పెరిగాయి; అయితే రూపాయి విలువ మరియు డార్ ఆదాయాలలో వరుసగా 29.14% మరియు 25.63% క్షీణించింది. యూనిట్ విలువ కూడా 29.12% పడిపోయింది.

ఇతర ఉత్పత్తులు వరుసగా 21.97%, 30.32% మరియు 35.58% పరిమాణంలో ఎగుమతి అయ్యాయి. రూపాయల్లో, డాలర్లలో ఆదాయాలు మెరుగ్గా కనిపించాయి. యూనిట్ విలువ కూడా 11.16% పెరిగింది.

**టేబుల్ 2. ఉత్పత్తుల వారీగా - ఎగుమతులు: 2017 - 2018**


**Q: పరిమాణం టన్నుల్లో, V: రూ.కోట్లలో విలువ. $: అమెరికా డాలర్లు మిలియన్లు, US$: యూఎస్‌డీ/కిలో**

| ఉత్పత్తి | | వాటా % | 2017-18 | 2016-17 | వృద్ధి (%) |
|---|---|---|---|---|---|
| ఫ్రోజెన్ రొయ్యలు | Q: | 41.10 | 5,65,980 | 4,34,486 | 30.26 |
| | V: | 68.43 | 30,868.17 | 24,711.32 | 24.92 |
| | $: | 68.46 | 4,848.19 | 3,726.38 | 30.10 |
| | | UV$: | 8.57 | 8.58 | -0.12 |
| ఫ్రోజెన్ ఫిష్ | Q: | 25.64 | 3,53,192 | 2,96,762 | 19.02 |
| | V: | 10.36 | 4,674.03 | 4,460.90 | 4.78 |
| | $: | 10.35 | 733.17 | 672.47 | 9.03 |
| | | UV$: | 2.08 | 2.27 | -8.39 |
| ఫ్రోజెన్ కటిల్ ఫిష్ | Q: | 5.02 | 69,183 | 63,320 | 9.26 |
| | V: | 5.22 | 2,356.46 | 1,944.50 | 21.19 |
| | $: | 5.22 | 369.88 | 292.73 | 26.35 |
| | | UV$: | 5.35 | 4.62 | 15.64 |
| ఫ్రోజెన్ స్క్విడ్ | Q: | 7.32 | 1,00,845 | 99,348 | 1.51 |
| | V: | 5.44 | 2,451.87 | 2,575.29 | -4.79 |


## మార్కెట్ల వారీగా ఎగుమతులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఫ్రోజెన్ స్క్విడ్ | $: | 5.44 | 385.01 | 388.64 | -0.93 |
| | | UV$: | 3.82 | 3.91 | -2.40 |
| ఎండుచేపలు | Q: | 6.46 | 88,997 | 61,071 | 45.73 |
| | V: | 2.31 | 1,042.37 | 871.74 | 19.57 |
| | $: | 2.31 | 163.53 | 199.77 | -18.14 |
| | | UV$: | 1.84 | 3.27 | -43.83 |
| లైవ్ ఫిష్ ఉత్పత్తులు | Q: | 0.51 | 7,034 | 6,703 | 4.93 |
| | V: | 0.63 | 286.11 | 403.75 | -29.14 |
| | $: | 0.64 | 45.41 | 61.05 | -25.63 |
| | | UV$: | 6.46 | 9.11 | -29.12 |
| ఐస్ బాక్స్ ఉత్పత్తులు | Q: | 1.42 | 19,501 | 31,815 | -38.71 |
| | V: | 1.44 | 647.41 | 769.81 | -15.90 |
| | $: | 1.44 | 101.78 | 116.02 | -12.27 |
| | | UV$: | 5.22 | 3.65 | 43.13 |
| ఇతర ఉత్పత్తులు | Q: | 12.53 | 1,72,512 | 1,41,442 | 21.97 |
| | V: | 6.16 | 2,780.48 | 2,133.59 | 30.32 |
| | $: | 6.14 | 434.58 | 320.54 | 35.58 |
| | | UV$: | 2.52 | 2.27 | 11.16 |
| మొత్తం | Q: | 100.00 13, | 77,244 | 11,34,948 | 21.35 |
| | V: | 100.00 45, | 106.89 | 37,870.90 | 19.11 |
| | $: | 100.00 7, | 081.55 | 5,777.61 | 22.57 |
| | | UV$: | 5.14 | 5.09 | 1.01 |

చిత్రం 2. ఎగుమతి విలువలో అంశాల వారీగా వాటా 2017-18 (యుఎస్ డాలర్లలో)




చిత్రం 3. ఎగుమతి విలువలో అంశాల వారీగా వాటా 2017-18 (పరిమాణం)




యుఎస్ డాలర్ల విలువ పరంగా 32.76% వాటాతో అమెరికా సీఫుడ్ ప్రధాన దిగుమతిదారుగా కొనసాగింది. 2017-18లో అమెరికాకు 2,47,780 మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను భారతదేశం ఎగుమతి చేసింది. యుఎస్ఎకు ఎగుమతి పరంగా వరుసగా పరిమాణం, రూపాయి మరియు యుఎస్ డాలర్లలో 31.37%, 28.63% మరియు 33.97% వృద్ధిని నమోదు చేసింది. అమెరికా మార్కెట్లో ఫ్రోజెన్ రొయ్యలు 95.03% వాటా సాధించాయి. వన్నమీ రొయ్యల ఎగుమతులు పరిమాణంలో 31.93% మరియు ఆదాయంలో 33.03% పెరిగింది. బ్లాక్ టైగర్ రొయ్యల ఎగుమతులు పరిమాణంలో 12.73% మరియు ఆదాయంలో 18.37% తగ్గాయి.

అమెరికా డాల్లర ఆదాయపరంగా 31.59% వాటాతో ఆగ్నేయాసియా రెండవ అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. తరువాత యూరోపియన్ యూనియన్ (15.77%), జపాన్ (6.29%), మిడిల్ ఈస్ట్ దేశాలు (4.10%), చైనా (3.21%) మరియు ఇతర దేశాలు (6.28%) వరుసగా ఉన్నాయి. సౌత్ ఈస్ట్ ఆసియాకు మొత్తం ఎగుమతులు రూపాయి విలువలో 24.33% మరియు యూఎస్ $ ఆదాయంలో 29.45% 27.20% పెరిగాయి.

భారతీయ సముద్ర ఉత్పత్తులకు ఆగ్నేయాసియాలోని వియత్నాం 79.29% వాటాతో ముందుంది. థాయిలాండ్ (11.63%), తైవాన్ (3.12%), మలేషియా (2.57%), సింగపూర్ (1.68%), దక్షిణ కొరియా (1.51%) మరియు ఇతర దేశాలు (0.20%) వరుసగా ఉన్నాయి. వీటిలో, వియత్నాం ఒక్కటే 4,13,518 మెట్రిక్ టన్నుల భారతీయ చేపల ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. యుఎస్,

## మార్కెట్ల వారీగా ఎగుమతులు

జపాన్ చైనా వంటి ఇతర మార్కెట్లకంటే ఇది చాలా ఎక్కువ.

యూరోపియన్ యూనియన్ భారతీయ మత్స్య పరిశ్రమ గుమతులకు 13.82% వాటాతో మూడవ అతిపెద్ద మార్కెట్ గా కొనసాగుతోంది. ఫ్రోజెన్ రొయ్యలు ఈయూ ఖాతాలో 41.21% పరిమాణం ఉంది. యూఎస్‌డీ ఆదాయంలో 54.05%గా ఉంది. ఫ్రోజెన్ రొయ్యల ఎగుమతి వరుసగా 1.62%, 1.19% మరియు 5.38% పరిమాణం, రూపాయి మరియు యూఎస్‌డీ విలువ పెరిగింది.

భారతీయ సముద్ర మత్స్య ఉత్పత్తులకు జపాన్ నాల్గవ అతిపెద్ద మార్కెట్గా ఉంది. యూఎస్‌డీ ఆదాయంలో 6.29% మరియు పరిమాణంలో 6.22% వాటా కలిగి ఉంది. జపాన్‌కు ఎగుమతులు 24.06% పరిమాణంలోనూ, 8.58% రూపాయి విలువ ఆదాయంలోనూ, 12.87% యూఎస్‌డీ పరంగానూ పెరిగింది. ఫ్రోజెన్ రొయ్యలు జపాన్‌కు ప్రధాన ఎగుమతి ఉత్పత్తిగా మారింది. జపాన్‌కు మొత్తం ఎగుమతుల్లో 39.50% మరియు యూఎస్‌డీ ఆదాయంలో 75.08% వాటాను ఇది కలిగి ఉంది. జపాన్‌కు ఫ్రోజెన్ రొయ్యల ఎగుమతులు పరిమాణం పరంగా 8.13% మరియు యూఎస్‌డీ ఆదాయం విలువలో 9.63% పెరిగాయి. ఈ సంవత్సరం జపాన్‌కు బిటి రొయ్యల ఎగుమతి 5,842 మెట్రిక్ టన్నుల నుండి 5,032 మెట్రిక్ టన్నులకు తగ్గింది అంటే 13.87% తగ్గుదల కనిపించింది. అయితే, యూనిట్ విలువ 2016–17లో 12.40 యూఎస్‌డీ నుండి 2017–18లో 13.72 యూఎస్‌డీ కి పెరిగింది. అంటే 10.65% పెరిగింది. ఉత్పత్తి క్షీణించడం వల్ల బిటి రొయ్యల సరఫరా తక్కువగా ఉండటం వల్ల దీనికి అధిక డిమాండ్ ఉంది. వన్నమీ రొయ్యల ఎగుమతులు పరిమాణంలో 28.62% మరియు యూఎస్‌డీ విలువలో 28.48% మెరుగుపడ్డాయి.

చైనా మార్కెట్‌కు ఎగుమతి వరుసగా పరిమాణం మరియు యూఎస్‌డీ ఆదాయ పరంగా 9.37% మరియు 12.47% పెరిగింది. రూపాయి విలువ కూడా 7.91% పెరిగింది. చైనాకు ఫ్రోజెన్ వన్నమీ రొయ్యల ఎగుమతులు వరుసగా పరిమాణం, రూపాయి మరియు యూఎస్‌డీ ఆదాయ పరంగా 22.43%, 19.09% మరియు 24.04% పెరిగాయి.


మధ్యప్రాచ్యానికి ఎగుమతులు పరిమాణం, రూపాయి విలువ మరియు యూఎస్‌డీ విలువలో వరుసగా 17.45%, 1.01% మరియు 5.26% వృద్ధిని చూపించాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇతర దేశాలకు ఎగుమతులు సానుకూల వృద్ధిని చూపించాయి, రూపాయి విలువ మరియు యూఎస్‌డీ విలువ వరుసగా 19.81%, 26.18% మరియు 9.39% పెరిగాయి.

**టేబుల్ 3. మార్కెట్ వారీగా ఎగుమతులు: 2017 - 2018**


**Q: టన్నుల్లో పరిమాణం, V: విలువ రూ. కోట్లు, $: అమెరికా డాలర్లు మిలియన్**

| మార్కెట్ | వాటా % | | 2017– 18 | 2016– 17 | వృద్ధి (%) |
|---|---|---|---|---|---|
| జపాన్ | 6.22 | Q: | 85,651 69, | 039 | 24.06 |
| | 6.31 | V: | 2,846.30 | 2,621.37 | 8.58 |
| | 6.29 | $: | 445.27 | 394.50 | 12.87 |
| అమెరికా | 17.99 | Q: | 2,47,780 | 1,88,617 | 31.37 |
| | 4.52 | Q: | 62,220 | 52,973 | 17.46 |
| మిడిల్ ఈస్ట్ | | | | | |
| | 4.10 | V: | 1,849.10 | 1,830.58 | 1.01 |
| | 4.10 | $: | 290.46 | 275.93 | 5.26 |
| ఇతరులు | 9.07 | Q: | 1,24,871 | 1,04,224 | 19.81 |
| | | | | | |
| | 6.27 | V: | 2,827.40 | 2,240.83 | 26.18 |
| | 6.28 | $: | 444.57 | 406.40 | 9.39 |
| మొత్తం | 100.00 | Q: | 13,77,244 | 11,34,948 | 21.35 |
| | | | | | |
| | 100.00 | V: | 45,106.89 | 37,870.90 | 19.11 |
| | 100.00 | $: | 7,081.55 | 5,777.61 | 22.57 |

చిత్రం. 4. మార్కెట్ వారీగా ఎగుమతుల వాటా విలువలో: 2017-18 (యూఎస్‌డీ)




చిత్రం. 5. మార్కెట్ వారీగా ఎగుమతుల వాటా : 2017-18 (పరిమాణంలో)



## మార్కెట్ల వారీగా ఎగుమతులు

### ప్రధాన పోర్టుల వారీగా ఎగుమతులు

సముద్ర ఉత్పత్తులను సముద్ర / వాయు / ఉపరితల మార్గాల్లో 31 వేర్వేరు పోర్టుల నుంచి ఎగుమతులు చేశారు. వైజాగ్, కొచ్చి, కోల్‌కతా, పిపావవ్, కృష్ణపట్నం మరియు జెఎన్‌పి సీ కార్గో ద్వారా సరఫరా చేశారు. కోల్‌కతా నౌకాశ్రయం నుంచి పరిమాణం స్వల్పంగా క్షీణించినప్పటికీ, మిగతా అన్ని ఓడరేవుల నుండి ఎగుమతులు మెరుగుపడ్డాయి. పోర్టుల వారీగా ఎగుమతి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

టేబుల్ 4. పోర్టుల వారీగా ఎగుమతులు: 2017 – 2018

Q: టన్నుల్లోపరిమాణం, V: విలువ రూ. కోట్లు $: అమెరికా డాలర్లు మిలియన్పోర్టులు

| పోర్టులు | | వాటా % | 2017– 18 | 2016– 17 | వృద్ధి (%) |
|---|---|---|---|---|---|
| | Q: | 14.58 | 200779 | 159973 | 25.51 |
| వైజాగ్ | V: | 25.37 | 11,442.39 | 9,294.31 | 23.11 |
| | $: | 25.38 | 1,797.08 | 1,401.94 | 28.18 |
| | Q: | 12.79 | 176090 | 155989 | 12.89 |
| కొచ్చి | V: | 12.87 | 5,805.11 | 4,860.98 | 19.42 |
| | $: | 12.87 | 911.71 | 733.24 | 24.34 |
| | Q: | 7.18 | 98861 | 104691 | –5.57 |
| కోల్ కోతా | V: | 10.81 | 4,875.58 | 4,455.19 | 9.44 |
| | $: | 10.81 | 765.65 | 705.35 | 8.55 |
| | Q: | 22.23 | 306181 | 232391 | 31.75 |
| పిప్ వాన్ | V: | 10.81 | 4,876.20 | 4,217.45 | 15.62 |
| | $: | 10.74 | 760.84 | 629.56 | 20.85 |
| | Q: | 6.27 | 86420 | 62049 | 39.28 |
| | V: | 10.58 | 4,773.83 | 3,701.63 | 28.97 |
| | $: | 10.59 | 749.65 | 557.87 | 34.38 |
| | Q: | 12.91 | 177752 | 149914 | 18.57 |
| జె.ఎన్.పి. | V: | 10.42 | 4,699.10 | 4,084.96 | 15.03 |
| | $: | 10.45 | 740.10 | 615.93 | 20.16 |
| | Q: | 3.75 | 51684 | 42026 | 22.98 |
| ట్యూటికోరన్ | V: | 5.89 | 2,654.96 | 2,220.52 | 19.56 |
| | $: | 5.89 | 417.09 | 334.77 | 24.59 |
| | Q: | 3.52 | 48442 | 37305 | 29.85 |
| చెన్నై | V: | 4.55 | 2,052.46 | 1,693.87 | 21.17 |
| | $: | 4.56 | 322.88 | 255.50 | 26.37 |
| | Q: | 10.47 | 144235 | 126405 | 14.11 |
| మంగళూర్/ఐ.సి.డి. | V: | 3.98 | 1,793.41 | 1,584.08 | 13.21 |
| | $: | 3.98 | 281.54 | 278.45 | 1.11 |
| | Q: | 6.30 | 86,798.21 | 64,207.52 | 35.18 |
| ఇతర పోర్టులు | V: | 4.73 | 2,133.84 | 1,757.96 | 21.38 |
| | $: | 4.73 | 335.01 | 265.01 | 26.41 |
| | Q: | 100.00 | 1377244 | 1134949 | 21.35 |
| మొత్తం | V: | 100.00 45, | 106.89 | 37,870.93 | 19.11 |
| | $: | 100.00 7, | 081.54 5, | 777.62 | 22.57 |

మార్కెటింగ్ న్యూస్

# ఉత్పత్తికి సిద్ధమైన బ్లాక్ క్లామ్

**నిఖితా గోపాల్, జేపీ జేమ్స్, కే.హెచ్.శ్రీదేవి, జే.బిందు, ఎస్.శ్రీజిత్**

*ఐ.సి.ఏ.ఆర్. – సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ మత్స్యపురి (పోస్ట్)., విల్లింగ్ టన్ ఐలాండ్, కొచ్చిన్ – 682 029*

క్లామ్స్, గుల్లలు మరియు మస్సెల్స్ షెల్డ్ మొలస్క్లు వంటి జాతులు సముద్ర తీరంలో కనిపించే చలనం లేని జీవజాతులు. అవి తక్కువగా కదులుతుంటాయి. కాని చాలమందికి జీవితాన్ని ఇస్తున్నాయి. జాతకాన్ని మార్చగలవు. అనేక మత్స్యకార సమాజాలు ఈ జీవులపై జీవనోపాధిని పొందుతున్నాయి.

దేశంలో మొత్తం ఉత్పత్తిలో క్లామ్ దాదాపు 72.9% శాతంగా ఉంది. 2016లో దేశం నుండి మొత్తం క్లామ్ ఉత్పత్తి 64,105 మెట్రిక్ టన్నులు (సిఎంఎఫ్ఆర్ఐ, 2016). భారతదేశంలో క్లామ్ ల్యాండింగ్ లో 73.8% బ్లాక్ క్లామ్ కలిగివు ది. దీని శాస్త్రీయ పేర్లు విల్లోరిటా సైప్రినోయిడ్స్. కేరళలోని వెంబనాడ్ సరస్సు 2016 లో (సిఎమ్ఎఫ్ఆర్ఐ, 2016) 81.7% మత్స్య సంపద ఉత్పత్తికి దోహదపడింది . కేరళలోని సరస్సులు మరియు వాటర్ బాడీస్ నుంచి ఉత్పత్తి చేయబడిన ఇతర ముఖ్యమైన క్లామ్ జాతులలో షార్ట్ నెక్ క్లామ్ (పాఫియా మలబారికా) మరియు యల్లో
క్లామ్ (మెరెట్రిక్స్ కాస్టా) ఉన్నాయి.

## నేడు క్లామ్ మార్కెట్ స్థితిగతులు

అంతర్జాతీయ మార్కెట్లో ఎగుమతుల్లో యల్లో క్లామ్ ముందువరసలో ఉంది. 2016–17 (ఎంపిఇడిఎ, పర్సనల్ కమ్యూనికేషన్, 2018) లో రూ .10.67 లక్షల విలువైన 721.88 టన్నులను గరిష్టస్థాయిని చేరింది. జపాన్ మరియు థాయ్‌లాండ్‌లోని అంతర్జాతీయ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని యల్లో క్లామ్ ను కొల్లం, తిరువనంతపురం మరియు కోజికోడ్‌లోని కొన్ని ప్రాసెసింగ్ ప్లాంట్ల నుండి ఎగుమతి అయ్యాయి. సామర్థ్యం మరియు ఉత్పత్తి పెద్ద పరిమాణంలో వచ్చినప్పటికీ, బ్లాక్ క్లామ్ ప్రభావాన్ని చూపలేకపోయింది (చిత్రం. 1). కొల్లంలోని ఒక ప్రాసెసింగ్ ప్లాంట్ నుండి 1.3 మీటర్ల పరిమాణంలో థాయ్‌లాండ్‌కు బ్లాక్ క్లామ్ ఎగుమతి చేసినట్లు 2016 లో నివేదికలున్నాయి. కొల్లం మరియు ఎర్నాకుళంలోని కొన్ని ప్రాసెసింగ్ ప్లాంట్లు ఫ్రోజెన్ బ్లాక్ క్లామ్ ను ప్రాసెస్ చేసి ఎగుమతి చేస్తున్నాయి.


మూలం: ఎంపెడా, ఐసీఏఆర్–సీఎంఎఫ్ఆర్ఐ యొక్క ప్రచురణలు



చిత్రం.1. 2011–2017 మధ్య ఉత్పత్తి మరియు ఎగుమతి డేటా పోలిక

# మార్కెటింగ్ న్యూస్

చిత్రం 1. 2011–17 మధ్య దిగుబడి మరియు ఎగుమతుల పోలిక
సమయ మూలం: ఎంపెడా ప్రచురణలు, ఐసీఏఆర్–సీఎంఎఫ్ఆర్ఐ




అంతర్జాతీయ మార్కెట్లు అయిన చైనా, కొరియా, యూరప్ మరియు యుఎస్ఏ వంటి దేశాలు, ముఖ్యంగా చైనా దేశీయ క్యాటరింగ్ పరిశ్రమ (డబ్ల్యూహెచ్ఓ, 2010) డిమాండ్ అందుకోవడానికి బివాల్వ్ కల్చర్ ప్రోత్సహిస్తున్నాయి. చాలా దేశాలు ఆహార నాణ్యత నియంత్రణ ప్రమాణాలను కలిగి ఉన్నాయి. మరియు యా దేశాల ప్రాసెసింగ్ యూనిట్లు ఈ ప్రమాణాలకు కట్టుబడి ఉంటాయి. భారతదేశం ఇప్పటివరకు బివాల్వ్స్ మార్కెట్‌ను అందిపుచ్చుకోవడంలో విఫలమైంది. ప్రధానంగా రొయ్యలు మరియు సెఫలోపాడ్‌లపైనే దృష్టి కేంద్రీకరించబడింది. ఆహార భద్రతకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేవు. ఇన్స్టిట్యూషనల్ సపోర్ట్ (మొహమ్మద్ మరియు ఇతరులు. 2016) ద్వారా స్థానికంగా ట్రైనింగ్ తీసుకుంటుంటున్నా.. కల్చర్ పూర్తిస్థాయిలో అలవర్చుకోలేదు.

బివాల్వ్స్ సాధారణంగా సహజసిద్ధ జలాల్లో సాగు అవుతుంది. స్థానికంగానే వాటిని వినియోగిస్తారు. క్లామ్ మీట్ లో కోలిఫాం ఉంటుంది. 100 గ్రాముల మాంసంలో 230 E కోలి మించి ఉండకూడదు. https://www.eicin–dia.gov.in/... యాక్సెస్డ్ 8 మే 2018). క్లామ్ మాంసంలో ఈ. కోలి పరిమితిని మించి ఉంటే, అది ఈయూ ప్రమాణాల ప్రకారం (డబ్ల్యూహెచ్ఓ, 2010) లోబడి ఉండాలి. సరస్సులు మరియు ఎస్ట్యూరీల నుండి క్లామ్స్ సాగువుతున్న నేపథ్యంలో కాలుష్యంపై జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా నీటి కాలుష్యాన్ని గుర్తించే సామర్థ్యం తక్కువగా ఉంది.

కేరళలో, బ్లాక్ క్లామ్ (విల్లోరిటా సిప్రినోయిడ్స్) మాంసం ప్రధానంగా దేశీయంగా విక్రయించబడుతుంది. రాష్ట్రంలో ప్రాసెస్ చేయబడిన క్లామ్ లో ఎక్కువ భాగం గ్రామాల నుండి వస్తోంది. అష్టముడి మరియు వెంబనాడ్ సరస్సుల వెంట అధికంగా సాగువుతుంది. వీటిని మత్స్యకార మహిళలు సమీపంలోని హోల్‌సేల్ లేదా రిటైల్ మార్కెట్లలో విక్రయిస్తారు. మత్స్యకారులచే అల్యూమినియం గిన్నెల్లో ఉడకబెట్టడంతో పాటు ఇనుముతో చేసిన జల్లెడతో మాంసాన్ని వేరు చేస్తుంటారు. మాన్యువల్ షేకింగ్ చేయడం ద్వారా క్లామ్ ప్రాసెస్ చేయబడుతుంది. ఇది సాధారణంగా ఇంటి వద్దే చేస్తారు. (గోపాల్ మరియు ఇతరులు., 2014)..

ఈ ప్రక్రియలో పనిచేస్తున్న వారికి పొగ కారణంగా రోగాల భారీనపడుతుంటారు. శ్వాసకోశ సంబంధం వ్యాధులు వస్తుంటాయి. ఉత్పాదక పద్ధతులు మరియు అదనపు విలువ జోడించడంలో వీరికి అవగాహన తక్కువగా ఉంది. మాంసం వేరు చేసిన తరువాత దులో వచ్చే షెల్ సరఫరా ద్వారా సున్నం పరిశ్రమకు తోడ్పాడు ఉంటుంది.

క్లామ్ మాంసం చాలావరకు స్థానికంగానే విక్రయించబడుతుంది. అయితే 2015 నుండి కర్ణాటకతో పాటు పొరుగు రాష్ట్రాల మార్కెట్లకు ఎగుమతి చేస్తోంది. కేరళతో పోలిస్తే ఈ కొత్త మార్కెట్లలో క్లామ్ మాంసానికి మంచి ధర పలుకుతోంది. (సీఎంఎఫ్ఆర్ఐ, 2016 ). కేరళలో క్లామ్ షెల్ వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి క్లామ్ కోఆపరేటివ్ సొసైటీలు కూడా ఏర్పడ్డాయి. (సుజా మరియు మొహమ్మద్, 2011).

## ఐసీఏఆర్-సీఐఎఫ్‌టీ జోక్యం

దేశీయంగా మరియు ఎగుమతి మార్కెట్లో క్లామ్ అవకాశాలను గుర్తించడం జరిగింది. అంతేకాదు నాణ్యతా ప్రమాణాలపై మత్స్యకారులలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అధికంగా ఉత్పత్తి చేస్తున్న ప్రదేశాలలో క్లామ్ ప్రాసెసింగ్ మరియు ప్రాసెస్ చేయబడిన మాంసం నాణ్యత ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతున్నాయి. మత్స్యకారులకు ప్రాసెసింగ్ మరియు ప్యాకేజింగ్‌లో పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలి అవసరాన్ని కూడా గుర్తించాయి.

వెంబనాడ్ సరస్సు సమీపంలోని ఎనిమిది మత్స్యకార గ్రామాలు క్లామ్ ఫిషింగ్, ప్రాసెసింగ్ మరియు క్లామ్ వనరుల మార్కెటింగ్‌లో చురుకుగా పాల్గొంటున్నాయి. వెంబనాడ్ సరస్సులో ఉన్న ఒక ద్వీపం పెరుంబలం గ్రామం. పెరుంబలం ద్వీపంలో సుమారు 250 కుటుంబాలు క్లామ్ ఫిషరీలో నిమగ్నమై ఉన్నాయి. (గోపాల్ మరియు ఇతరులు, 2014) ఓ ప్రాజెక్ట్ అమలుకు అనువైన ప్రదేశంగా దీనిని కొచ్చిన్ ఐసీఏఆర్–సీఐఎఫ్‌టీ గుర్తించింది. సాగుచేసిన క్లామ్ ను ప్రాసెస్ చేయడానికి సదుపాయాలు కల్పించింది. భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ (సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్

డెవలప్‌మెంట్ (సీడ్) ప్రోగ్రామ్) నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్స్టిట్యూట్ ద్వారా వారికి ఆధునిక పనిముట్లను, మరియు అవసరమైన సాయాన్ని అందించారు. ఇందులో క్లామ్ మాంసం ఉత్పత్తి మరియు ప్రాసెసింగ్ , ప్యాకేజింగ్ సహా పోస్ట్ హార్వెస్టింగ్ టెక్నాలజీ ప్రామాణాలు పాటించడం జరిగింది.

## ఫిషర్ క్లస్టర్స్

పెరుంబలం గ్రామానికి చెందిన క్లామ్ ఫిషర్లను (మహిళలు మరియు పురుషులు) గ్రూపులుగా విభజించారు. క్లస్టర్లుగా చేసి వారికి అని విధాలుగా శిక్షణ ఇవ్వడం జరిగింది. పరిశుభ్రమైన నిర్వహణ పద్ధతులు, ప్రాసెసింగ్ అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, విలువ ఆధారిత విధానాలపై శిక్షణ పొందారు. సుమారు 90 మత్స్యకారులకు తయారీ పద్ధతుల (జిఎంపి) పై శిక్షణ ఇవ్వడం జరిగింది. పెరుంబలంలో డిప్యూరేషన్ యూనిట్ ఏర్పాటు చేశారు. అంతేకాదు ఇండస్ట్రియల్ కుకింగ్, బాయిలింగ్ యూనిట్లు, ఇంటిగ్రీటెడ్ క్లామ్ ప్రాసెసింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. ఇది వేంబనాడ్ సరస్సుతో పాటు ఇతర క్లామ్ ప్రాసెసింగ్ గ్రామాలకు నమూనాగా మారింది.

## ప్రక్రియలో ప్రామాణీకరణ

ప్రాసెసింగ్ ప్లాంట్లో ఒక రోజుకు 1 మెట్రిక్ టన్నుల ముడిసరుకును ప్రాసెస్ చేయడానికి డిప్యూరేషన్ సిస్టమ్ ఉంటుంది. కుకింగ్ సమయం ఒక బ్యాచ్‌కు 10 నిమిషాలు పడుతుంది. (ప్రతి బ్యాచ్ 100 కిలోల రా క్లామ్‌ను నిర్వహించగలదు). ఈ సదుపాయంలో బాయిల్డ్ యూనిట్ ద్వారా ఆవిరిని ఉపయోగించి క్లామ్‌లను కుక్ చేస్తారు. 40 నిమిషాల పాటు 7 కిలోల సామర్థ్యం ఉన్న బర్నింగ్ బయోమాస్‌తో నిరంతరం ఆవిరి ఉత్పత్తి అవుతుంది. వంట యూనిట్ రెండు గదులను కలిగి ఉంటుంది. ఒక్కోదాంట్లో 50 కిలోల క్లామ్‌ను ఒకేసారి 5 ట్రేలలో పెట్టవచ్చు. క్లామ్ మాంసం నిల్వ చేయడానికి ఐస్ రూమ్ కూడా ఉంటుంది. వాటిని స్థానికంగా లేదా ఎగుమతి చేయడానికి వినియోగిస్తారు. విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రత్యామ్నాయంగా విక్రయించవచ్చు. క్లామ్ మాంసం విలువ అదనంగా జోడించడానికి అనుకూలంగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏడు ప్రయోగాలు చేశారు. వీటిలో కట్లెట్స్, రోల్స్, బాల్స్, సమోసా మొదలైన ప్రసిద్ధ రెడీ–టు–ఈట్ ఉత్పత్తులున్నాయి. అలాగే క్లామ్ కూ రగాయ వంటివి ఉన్నాయి. చిన్న తరహా పారిశ్రామికవేత్తలకు ఇది ఉపయోగపడుతుంది. మంచి మార్కెట్, స్నేహపూర్వక ప్యాకేజింగ్‌లో ఫ్రోజెన్ ఫుడ్ మంచి డిమాండ్ ఉంది.

షెల్ నుండి మాంసం మాన్యువల్ గా వేరు చేయడానికి సమయం పడుతుంది. శ్రమ ఎక్కువ. రోటరీ విధానంలో షెల్ సెపరేటర్ మెరుగైన పద్ధతి. సూక్ష్మజీవుల లేకండా రాకుండా చూస్తుంది. కలుషితాలను తగ్గిస్తుంది. మానవ వనరుల అవసరాన్ని తగ్గిస్తుంది. రోటరీ మోషన్ షెల్ నుండి మాంసాన్ని వేరు చేస్తుంది. మాంసం డ్రమ్ కిందభాగంలో ఉక్కు ట్రేలో పడుతుంది. మరియు యంత్రం చివర భాగంలో విడిగా షెల్ వస్తుంది.

## సరికొత్త మార్కెటింగ్ వ్యూహాలు

ప్రాసెస్ చేసిన మాంసం కమీషన్ ఏజెంట్ల ద్వారా సరైన ప్రాసెసింగ్ మరియు ప్యాకేజింగ్ లేకుండానే విక్రయించబడుతుంది. దీని వల్ల ఉత్పత్తిదారునికి లాభాలను తగ్గిస్తుంది. ఉత్పత్తికి సరైన బ్రాండింగ్ మరియు నాణ్యతగా అందిస్తే మంచి ధర, మార్కెట్ ఉంటుంది. పరిశుభ్రమైన పరిస్థితులలో ప్రాసెసింగ్ ద్వారా మెరుగైన నాణ్యమైన మరియు రుచికరమైన ఉత్పత్తులను అందిస్తే కొనుగోలుచేయడానికి వినియోగదారులు సిద్ధంగా ఉంటారు. అదే సమయంలో, క్లామ్ కల్చర్ సాగు ప్రోత్సహించడం చాలా అవసరం. ఎందుకంటే ఇది కాలుష్యం లేని ప్రాంతాల నుండి లభ్యత ఉంటుంది. ఆక్వాకల్చర్ పొలాల్లో కూడా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

### ముగింపు

వినియోగదారునికి సురక్షితమైన మంచి నాణ్యమైన ఉత్పత్తి అందించడానికి, వాణిజ్యం పెంచడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. క్లామ్ సాగు మరియు సాగు పద్ధతులను మెరుగుపరచడం అవసరం. నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటానికి ప్రాసెసింగ్ పరిశ్రమ మరియు సమర్థ రెగ్యులేటరీ అథారిటీల మధ్య సమన్వయం ఉండాలి. ఎగుమతి మార్కెట్ పెరుగుదలతో పాటు దేశీయ మార్కెట్లో డిమాండ్ పెంచుకోవచ్చు.

ఫోకస్ ఏరియా

# మే 2018 లో భారతదేశంలోని ఎంపిక చేసిన హార్బర్లలో సముద్ర చేపల ఉత్పత్తి ముఖ్యాంశాలు


సంతోష్ కదమ్, వి.వి. అఫ్సల్, ఎన్.జె., నీతు, మరియు జాయ్స్ వి.థామస్

నెట్ ఫిష్ - ఎంపెడా


MPEDA క్యాచ్ సర్టిఫికేషన్ పథకంలో భాగంగా భారతదేశంలోని ప్రధాన హార్బర్లలో సముద్ర చేపల ఉత్పత్తి మరియు పడవ రాకపోకలపై నెట్ ఫిష్ సమాచారాన్ని సేకరిస్తోంది. మే 2018 నెలకు పొందిన ఫిష్ ల్యాండింగ్ మరియు పడవల డేటా విశ్లేషణ ఈ నివేదికలో ఇవ్వబడింది.

### డేటా సేకరణ మరియు విశ్లేషణ

దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రధాన ల్యాండింగ్ సైట్లలో ఉన్న హార్బర్ డేటా కలెక్టర్లు (టేబుల్ 1 చూడండి) ప్రాథమిక మరియు ద్వితీయ వనరుల నుండి రోజువారీగా చేపల ఉత్పత్తి మరియు పడవలు వచ్చిన సమాచారాన్ని నమోదు చేశారు. నౌకాశ్రయంలో ఒక రోజులో ఉత్పత్తి నమోదుచేసిన వివిధ చేప జాతుల పరిమాణాన్ని అంచనా వేశారు. నౌకాశ్రయానికి వచ్చిన బోటు పేరు, రిజిస్ట్రేషన్ నంబర్ మరియు పడవ రకం కూడా నమోదు చేయబడ్డాయి. జాతుల వారీగా, ప్రాంతాల వారీగా, రాష్ట్రాల వారీగా మరియు నౌకాశ్రయాల వారీగా విశ్లేషణ చేయడానికి ఆన్‌లైన్ యాప్స్ కూడా వాడబడ్డాయి. ఎంఎస్ ఆఫీస్ (ఎక్సెల్) సాధనాలను ఉపయోగించి ఈ డేటాను మరింతగా విశ్లేషించారు. ఈ కాలంలో తూర్పు తీరం వెంబడి ఉన్న ట్రాలింగ్ నిషేధం కారణంగా ఈ విశ్లేషణ అందుబాటులో లేదు.

టేబుల్ 1. నౌకాశ్రయాల జాబితా మరియు ఉత్పత్తి పై డేటా సేకరించిన ప్రాంతాలు

| క్రమ సంఖ్య. | రాష్ట్రం | ఫిషింగ్ హార్బర్ |
|---|---|---|
| 1 | కేరళ | బేపోర్ |
| 2 | | పుతియప్ప |
| 3 | | తొప్పుంపాడి |
| 4 | | మునంబం |
| 5 | | శక్తికులంగార |
| 6 | | తొట్టపల్లి |
| 7 | | కాయంకులం |
| 8 | | వింజనం |
| 9 | కర్నాటక | మంగళూరు |
| 10 | | మాల్పే |
| 11 | | గంగోలి |
| 12 | | తాడ్రి |
| 13 | | కార్వార్ |
| 14 | | హొన్నవార్ |
| 15 | మహారాష్ట్ర | హార్నే |
| 16 | | న్యూ ఫెర్రీ వార్ఫ్ |
| 17 | | రత్నగిరి (మిర్కవాడ) |
| 18 | | సెసన్ డాక్ |
| 19 | గుజరాత్ | వీరావల్ |
| 20 | | పోరుబందర్ |
| 21 | | మాంగ్రోల్ |
| 22 | గోవా | కట్బోనా |
| 23 | | మాలిమ్ |
| 24 | తమిళనాడు | కోలాచల్ |

## చేపల ఉత్పత్తి విశ్లేషణ

మే 2018 లో 24 ల్యాండింగ్ సైట్ల నుండి పొందిన ఫిష్ క్యాచ్ డేటా మొత్తం 32,153.82 టన్నులు. ఈ మొత్తంలో క్యాచ్ 13,330.59 టన్నులు (41%) పెలాజిక్ ఫిన్‌ఫిష్‌లు, 11,185.97 టన్నులు (35%) డెమెర్సల్ ఫిన్‌ఫిష్‌లు మరియు 7,637.26 టన్నులు (24%) షెల్ ఫిష్‌లు ఉన్నాయి. పెలాజిక్ వనరులు గరిష్ట పరిమాణంలో (చిత్రం. 1) నమోదయ్యాయి.

మొత్తం ఉత్పత్తిలో 91 రకాల సముద్ర మత్స్యజాతులున్నాయి. వీటిలో జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్, ఇండియన్ మాకెరెల్, స్క్విడ్, రిబ్బన్ ఫిష్ మరియు లిజార్డ్ ఫిష్ (చిత్రం. 2) మొదటి 5స్థానాల్లో ఉన్నాయి. ఈ 5 ఉత్పత్తులు మొత్తం క్యాచ్‌లో 50% వాటా కలిగిఉన్నాయి.

## **ఫోకస్** ఏరియా

ఇతర ప్రధాన మత్స్య ఉత్పత్తుల్లో హార్స్ మాకేరెల్ మరియు ఇండియన్ స్కాడ్ ఉన్నాయి. ఒక్కొక్కటి మొత్తం ఉత్పత్తిలో 1000 టన్నులకు పైగా వచ్చాయి. 0.10 టన్నుల పరిమాణాన్ని నమోదు చేసిన ఇండియన్ సాల్మన్ ఈ నెలలో అతి తక్కువ ఉత్పత్తి అయిన జాతిగా నమోదు అయింది.

మే 2018 లో నమోదైన వివిధ మత్స్య ఉత్పత్తుల పరిమాణాన్ని భట్టి ఇండియన్ మాకేరెల్, రిబ్బన్ ఫిష్ మరియు స్కాడ్స్, పెలాజిక్ ఫిన్ ఫిష్ లను పట్టికలో ఇవ్వడం జరిగింది. ప్రధానంగా డీమెర్సల్ ఫిన్ ఫిష్‌ల జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ మరియు బల్లి చేప కూడా ఉన్నాయి.

మొలస్కాన్ స్టాక్ లో ఎక్కువగా స్క్విడ్, కటిల్ ఫిష్, ఆక్టోపస్ మరియు వీల్క్లను కలిగిఉన్నాయి. ఇది షెల్ఫిష్ ల్యాండింగ్‌లో 62% గా ఉంది. 38% క్రస్టేసియన్లున్నాయి. క్రస్టేసియన్లలో ప్రధానంగా పెనాయిడ్ రొయ్యలున్నాయి.





Fig. 1. 2018 మే నెలలో అంశాల వారీగా చేపల దిగుబడులు





Fig. 2. 2018 మే నెలలో అంశాల వారీగా చేపల దిగుబడులు


టేబుల్ 2. మే 2018లో కేటగిరీల వారీగా ఉత్పత్తి అయిన చేపల వివరాలు

| చేపల రకం | పరిమాణం టన్నుల్లో | మొత్తంలో ఉత్పత్తి శాతం |
|---|---|---|
| పెలాజిక్ ఫిన్ఫిష్ | | |
| ఇండియన్ మకెరల్ | 3618.583 | 11.25 |
| రిబ్బన్ ఫిష్ | 2595.781 | 8.07 |
| స్కాడ్స్ | 1926.800 | 5.99 |
| ట్యూనా | 1201.933 | 3.74 |
| హార్స్ మాకెరల్ | 1084.328 | 3.37 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 751.965 | 2.34 |
| యాంగ్రేవీస్ | 452.371 | 1.41 |
| ట్రెవెల్లీ | 383.580 | 1.19 |
| బరాకుడ | 244.660 | 0.76 |
| లెదర్ జాకెట్ | 232.707 | 0.72 |
| సీర్ ఫిష్ | 154.320 | 0.48 |
| డాల్ఫిన్ ఫిష్ | 140.856 | 0.44 |
| లెస్సర్ సార్డైన్ | 124.787 | 0.39 |
| ఓరియంటల్ బొనిటో | 106.000 | 0.33 |
| సెయిల్ ఫిష్ | 80.600 | 0.25 |
| బాంబే డక్ | 36.527 | 0.11 |
| మార్లిన్స్ | 34.575 | 0.11 |
| క్వీన్ ఫిష్ | 29.090 | 0.09 |
| కోబియా | 28.640 | 0.09 |
| ముల్లెట్ | 25.300 | 0.08 |
| ఇండియన్ థ్రెడ్ ఫిష్ | 18.650 | 0.06 |
| హెరింగ్స్ | 16.825 | 0.05 |
| నీడిల్ ఫిష్ | 15.668 | 0.05 |
| హిల్సా | 15.604 | 0.05 |
| ఫ్లాట్ నీడిల్ ఫిష్ | 7.235 | 0.02 |
| ఇండియన్ ఇలీషా | 3.100 | 0.01 |
| ఇండియన్ సాల్మన్ | 0.100 | 0.00 |
| మొత్తం | 13330.585 | 41.46 |
| డిమెర్సల్ ఫిన్ ఫిష్ | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 5542.317 | 0.17 |
| లిజార్డ్ ఫిష్ | 1205.133 | 0.04 |
| క్రాకర్ | 856.226 | 0.03 |
| బుల్స్ ఐస్ | 778.148 | 0.02 |
| మూన్ ఫిష్ | 721.849 | 0.02 |

## ఫోకస్ ఏరియా


| | | |
|---|---|---|
| సోల్ ఫిష్ | 674.414 | 0.02 |
| క్యాట్ ఫిష్ | 401.278 | 0.01 |
| స్నాపర్ | 343.050 | 0.01 |
| రీఫ్ కాడ్ | 278.283 | 0.01 |
| పాంఫ్రెట్స్ | 104.488 | 0.00 |
| పోనీ ఫిష్ | 89.835 | 0.00 |
| ఏల్ | 73.715 | 0.00 |
| ఫ్లోట్ ఫిష్ | 56.500 | 0.00 |
| రేస్ | 42.650 | 0.00 |
| ఎంపరర్ బ్రీమ్ | 6.500 | 0.00 |
| ఇండియన్ హాలిబట్ | 3.845 | 0.00 |
| లాంగ్ స్పైన్ సీ బ్రీమ్ | 2.700 | 0.00 |
| బ్లాక్ టిప్ షార్క్ | 1.300 | 0.00 |
| గ్లాసీ పెర్చ్‌లెట్ | 1.250 | 0.00 |
| ఫైల్ ఫిష్ | 1.200 | 0.00 |
| టైగర్ పెర్చ్ | 0.889 | 0.00 |

| | | |
|---|---|---|
| ప్యారెట్ ఫిష్ | 0.400 | 0.00 |
| మొత్తం | 11185.970 | 0.35 |
| షెల్ ఫిష్ (క్రస్టేసియన్స్) | | |
| పెనాయిడ్ రొయ్యలు | 2326.815 | 7.24 |
| నాన్ పెనాయిడ్ రొయ్యలు | 206.585 | 0.64 |
| సముద్ర పీతలు | 376.545 | 1.17 |
| మడ్ పీతలు | 1.580 | 0.00 |
| లాబ్ స్టర్స్ | 2.335 | 0.01 |
| మొత్తం (క్రస్టేసియన్స్) | 2913.860 | 9.06 |
| మొలస్క్ | | |
| స్క్విడ్ | 3118.622 | 9.70 |
| కటిల్ ఫిష్ | 877.524 | 2.73 |
| ఆక్టోపస్ | 577.258 | 1.80 |
| వెల్క్ | 150.000 | 0.47 |
| మొత్తం మొలస్క్ | 4723.404 | 14.69 |
| మొత్తం షెల్ఫిష్ | 7637.264 | 23.75 |
| గ్రాండ్ టోటల్ | 32153.819 | 100.00 |




ప్రతి ప్రాంతంలోనూ ల్యాండింగ్ కు ప్రధానంగా దోహదపడిన ఐదు ప్రధాన చేపల ఉత్పత్తుల వివరాలు టేబుల్ 3లో ఇవ్వబడ్డాయి.

ఐదు ప్రధాన చేపల ఉత్పత్తుల వివరాలు




నైరుతి ప్రాంతంలో పెలాజిక్ ఫిన్‌ఫిష్‌లు దిగుబడులలో ఆధిపత్యం చెలాయించగా, వాయువ్యంలో ఉత్పత్తిలో డెమెర్సల్ ఫిన్‌ఫిష్ ఉన్నాయి (చిత్రం. 4)..


### ప్రాంతాలవారీగా ఉత్పత్తి వివరాలు

కేరళ, కర్ణాటక, గోవాలో ఎంచుకున్న 16 నౌకాశ్రయాలు మరియు తమిళనాడులోని కొలాచెల్ నౌకాశ్రయాలతో కూడిన నైరుతి తీరంలో ఈ నెలలో ఉత్పత్తి 66% నమోదైంది. ఇది 22,123.10 టన్నుల (చిత్రం. 3)గా రికార్డు అయింది. దీని తరువాత నార్త్ వెస్ట్ తీరం, మహారాష్ట్ర మరియు గుజరాత్ తీరాలలో ఎంచుకున్న 7 ల్యాండింగ్ ప్రదేశాలను ఆక్రమించాయి. ఇక్కడ 11,030.72 టన్నుల (34%) మత్స్య సంపద ల్యాండ్ అయింది.

మే 2018 లో ప్రతి రీజియన్ లో ప్రధాన ఉత్పత్తులు ఈ క్రింద పట్టిక 3లో ఉన్నాయి.

| ఉత్పత్తి | టన్నుల్లో పరిమాణం | రీజియన్లో మొత్తం ఉత్పత్తిలో శాతం % |
|---|---|---|
| సౌత్ వెస్ట్ | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 3186.51 | 15.09 |
| ఇండియన్ మకెరెల్ | 2950.76 | 13.97 |
| స్క్విడ్ | 2038.53 | 9.65 |
| రిబ్బన్ ఫిష్ | 1035.10 | 4.90 |
| ఇండియన్ స్కాడ్ | 1017.89 | 4.82 |
| నార్త్ వెస్ట్ | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 2355.81 | 21.36 |
| రిబ్బన్ ఫిష్ | 1560.68 | 14.15 |
| స్క్విడ్ | 1077.79 | 9.77 |
| హార్స్ మకెరెల్ | 716.64 | 6.50 |
| క్రోకర్ | 676.24 | 6.13 |

మే 2018లో కర్నాటకలో అత్యధికంగా సముద్ర చేపల ఉత్పత్తి నమోదు అయింది. ఇది 11,151.65 టన్నులుగా ఉంది. మొత్తం క్యాచ్‌లో 35% (చిత్రం. 5). తదుపరి స్థానంలో కేరళ ఉంది. ఇక్కడ 7,045.01 టన్నుల (22%) చేపల ఉత్పత్తి అయింది. మొత్తం 5,910.44 టన్నుల (18%) ల్యాండింగ్‌తో మహారాష్ట్ర మూడవ స్థానంలో నిలిచింది.
పట్టిక.5మే 2018లో రాష్ట్రాల వారీగా చేపల ఉత్పత్తి వివరాలు
మే నెలలో ఆయా రాష్ట్రాల్లో ఉత్పత్తిలో కీలకంగా మారిన ఐదు రకాల చేపల ఉత్పత్తుల వివరాలు టేబుల్ 4 లో ఇవ్వబడ్డాయి.



పట్టిక.5మే 2018లో రాష్ట్రాల వారీగా చేపల ఉత్పత్తి వివరాలు

మే 2018లో కర్నాటకలో అత్యధికంగా సముద్ర చేపల ఉత్పత్తి నమోదు అయింది. ఇది 11,151.65 టన్నులుగా ఉంది. మొత్తం క్యాచ్‌లో 35% (చిత్రం. 5). తదుపరి స్థానంలో కేరళ ఉంది. ఇక్కడ 7,045.01 టన్నుల (22%) చేపల ఉత్పత్తి అయింది. మొత్తం 5,910.44 టన్నుల (18%) ల్యాండింగ్‌తో మహారాష్ట్ర మూడవ స్థానంలో నిలిచింది.
మే నెలలో ఆయా రాష్ట్రాల్లో ఉత్పత్తిలో కీలకంగా మారిన ఐదు రకాల చేపల ఉత్పత్తుల వివరాలు టేబుల్ 4 లో ఇవ్వబడ్డాయి.

| ఉత్పత్తి | పరిమాణం టన్నుల్లో | మొత్తం ఉత్పత్తిలో రాష్ట్రం వాటా శాతంలో |
|---|---|---|
| కేరళ | | |
| ఇండియన్ మకెరెల్ | 684.56 | 9.72 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 653.68 | 9.28 |
| లేయింగ్ స్కాడ్ | 543.00 | 7.71 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 516.20 | 7.33 |
| స్క్విడ్ | 482.42 | 6.85 |
| కర్నాటక | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 2436.56 | 21.85 |
| ఇండియన్ మకెరెల్ | 1534.71 | 13.76 |
| స్క్విడ్ | 1301.25 | 11.67 |


| | | |
|---|---|---|
| రిబ్బన్ ఫిష్ | 892.20 | 8.00 |
| లిజార్డ్ ఫిష్ | 797.70 | 7.15 |
| గోవా | | |
| ఇండియన్ మకరెల్ | 731.50 | 27.37 |
| మూన్ ఫిష్ | 523.30 | 19.58 |
| స్క్వెడ్ | 254.86 | 9.54 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 233.75 | 8.75 |
| ట్యూనా | 152.50 | 5.71 |
| మహారాష్ట్ర | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 2076.41 | 35.13 |
| హార్స్ మాకరెల్ | 715.94 | 12.11 |
| స్క్వెడ్ | 415.99 | 7.04 |
| బ్రౌన్ రొయ్యలు | 313.79 | 5.31 |
| రిబ్బన్ ఫిష్ | 309.18 | 5.23 |
| గుజరాత్ | | |
| రిబ్బన్ ఫిష్ | 1251.50 | 24.44 |
| స్క్వెడ్ | 661.80 | 12.93 |
| ఇండియన్ మకరెల్ | 463.40 | 9.05 |
| క్రాకర్ | 416.50 | 8.13 |
| కటిల్ ఫిష్ | 310.40 | 6.06 |
| తమిళనాడు | | |
| ట్యూనా | 138.50 | 54.60 |
| ఇండియన్ గోట్ ఫిష్ | 39.50 | 15.57 |
| లిజార్డ్ ఫిష్ | 30.50 | 12.02 |
| ఇండియన్ స్క్వాడ్ | 17.50 | 6.90 |
| కటిల్ ఫిష్ | 13.70 | 5.40 |

## హార్బర్ వారీగా ఉత్పత్తి వివరాలు

భారత పశ్చిమ తీరం వెంబడి ఎంపిక చేసిన హార్బర్లలో నమోదు చేయబడిన చేపల ఉత్పత్తి వివరాలను పట్టిక 6 సూచిస్తుంది. 24 హార్బర్లలో మంగుళూరు అత్యధికంగా 5,753.61 టన్నుల (18%) ఉత్పత్తిని సాధించింది. మాల్పే నౌకాశ్రయం 4,862.20 టన్నుల (15%)లో రెండోస్థానంలో ఉంది. 3,174.32 టన్నుల (10%) పరిమాణంతో సాసూన్ డాక్ నౌకాశ్రయం మరియు 2,189.00 టన్నుల (7%) పరిమాణంతో మునాంబం నౌకాశ్రయం తదుపరి స్థానాల్లో ఉన్నాయి. కార్వార్ నౌకాశ్రయం (35.13 టన్నులు) నుండి తక్కువ పరిమాణంలో చేపల ఉత్పత్తి నమోదైంది.

## తీరానికి పడవల రాకపై సమీక్ష

మే 2018లో మొత్తం 15, 538 పడవలు తీరానికి వచ్చినట్టు రికార్డు అయింది. వీరావల్ హార్బర్ కు అత్యధికంగా (2429)బోట్లు వచ్చినట్టు నమోదు అయింది. 1876 బోట్ల రాకతో మంగళూరు రెండోస్థానంలో ఉంది. మొత్తం 24 హార్బర్లలో 5 మాత్రమే వెయ్యికి పైగా బోట్లు వచ్చినట్టు గుర్తించడం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు పట్టిక 5లో ఇవ్వడం జరిగింది. మొత్తం బోట్లలో ట్రాలర్స్ కు సంబంధించినవే 65శాతంగా ఉన్నాయి. మిగతా వాటిలో పర్స్ సీనర్స్, రింగ్ సీనర్స్, గిల్ నెట్టర్స్, లాంగ్ లైనర్స్, సంప్రదాయ మత్స్యకార బోట్లు ఉన్నాయి.




టేబుల్ 5. హార్బర్ల వద్ద బోట్ల రాక వివరాలు > మే 2018లో 1000 కంటే ఎక్కువ వచ్చిన హార్బర్ల వివరాలు

| క్రమసంఖ్య | ఫిషింగ్ హార్బర్ | రాష్ట్రం | వచ్చిన బోట్ల సంఖ్య |
|---|---|---|---|
| 1 | వీరావల్ | గుజరాత్ | 2429 |
| 2 | మంగళూరు | కర్నాటక | 1876 |
| 3 | పోరుబందర్ | గుజరాత్ | 1732 |
| 4 | మాంగ్రోల్ | గుజరాత్ | 1268 |
| 5 | హార్నె | మహారాష్ట్ర | 1055 |

## తులనాత్మక విశ్లేషణ

గడిచిన నెలలతో, మే –2018 డేటాను పోల్చి చూసిన వివరాలు టేబుల్ 6లో ఇవ్వబడ్డాయి. ఏప్రిల్‌తో పోలిస్తే మే నెలలో మొత్తం చేపల ఉత్పత్తి 20,000 టన్నులకు పైగా తగ్గింది. పెలాజిక్ ఫిన్‌ఫిష్ మునుపటి నెలతో పోలిస్తే 2% శాతం వాటాతో ప్రధాన ఉత్పత్తిగా నిలిచింది.

డెమెర్సల్ ఫిన్ ఫిష్ వాటా 2% పెరిగింది మరియు మే నెలలో షెల్ఫిష్ ల్యాండింగ్ వాటా 4% తగ్గింది. జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ వివిధ మత్స్య వస్తువులలో అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం ఉత్పత్తిలో 17% వాటా కలిగి ఉంది. స్క్విడ్ తదుపరి స్థానానికి పడిపోయింది. ఈ కాలంలో కర్ణాటక అత్యధిక ల్యాండింగ్‌ను నమోదు చేసింది. కేరళ రెండవ స్థానంలో నిలిచింది.

నౌకాశ్రయాలలో, మంగుళూరు నౌకాశ్రయం అగ్ర స్థానాన్ని సాధించగా, బేపూర్ నౌకాశ్రయం ఏడవ స్థానానికి పడిపోయింది. ఏప్రిల్‌తో పోల్చితే పడవ రాకపోకల సంఖ్య మే నెలలో 6000 కు పైగా తగ్గింది.

## ముగింపు

మే 2018 లో, భారతదేశంలోని 24 ప్రధాన హార్బర్ల నుండి మొత్తం 32,153.82 టన్నుల సముద్ర మత్స్య సంపద నమోదైంది. ఇందులో పెలాజిక్ ఫిన్‌ఫిష్‌లు, డీమెర్సల్ ఫిన్‌ఫిష్‌లు మరియు షెల్ఫిష్ స్టాక్‌ల కంటే ఎక్కువ పరిమాణంలో లభించాయి. ఉత్పత్తుల వారీగా పరిశీలిస్తే, జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ ఈ నెలలో ప్రధానంగా ఉంది. నైరుతి తీరం నుండి ల్యాండింగ్ మొత్తం క్యాచ్‌లో 66% కంటే ఎక్కువ వచ్చింది. కర్ణాటక అత్యధిక ఉత్పత్తిని నమోదు చేసింది. ఎంపిక చేసిన 24 నౌకాశ్రయాల్లో, 12 హార్బర్లలో 1000 టన్నులకు పైగా చేపల ఉత్పత్తి అయ్యాయి. మంగళూరు నౌకాశ్రయం అత్యధికంగా ఉత్పత్తి నమోదు చేసింది. పడవ రాక పరంగా వెరావల్ నౌకాశ్రయం ముందువరసలో ఉంది.

**టేబుల్ 6. విశ్లేషణాత్మక డేటా**

| | మార్చి 2018 | ఏప్రిల్ 2018 | మే 2018 |
|---|---|---|---|
| మొత్తం ఉత్పత్తి | 62,203.72 t | 52,184.40 t | 32,153.82 t |
| పెలాజిక్ ఫిన్ ఫిష్ ఉత్పత్తి | 24,254.18 t (39%) | 20,374.36 t (39%) | 13,330.59 t (41%) |
| డిమెర్సల్ ఫిన్ ఫిష్ ఉత్పత్తి | 20,134.22 t (32%) | 17,128.26 t (33%) | 11,185.97 t (35%) |
| షెల్ ఫిష్ ఉత్పత్తి | 17,815.32 t (29%) | 14,681.78 t (28%) | 7,637.26 t (24%) |
| అత్యధికంగా ఉత్పత్తి రికార్డు చేసిన జాతులు (17%) | స్క్విడ్(9%) | స్క్విడ్ (10%) | జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ |
| అత్యధికంగా ఉత్పత్తి చేసిన రాష్ట్రం | గుజరాత్ (28%) | కేరళ (30%) | కర్నాటక (35%) |
| అత్యధికంగా ఉత్పత్తి చేసిన హార్బర్ | బేపోర్ (18%) | బేపోర్ (21%) | మంగళూరు (18%) |
| మొత్తం వచ్చిన పడవల సంఖ్య | 27,512 | 21,677 | 15,538 |

★మొత్తం ఉత్పత్తి శాతంలో

ఫోకస్ ఏరియా

# ఫ్యాబ్రికేషన్ ఆఫ్ స్క్వేర్ మెష్ కాడ్ ఎండ్ పై శిక్షణ




△ స్క్వేర్ మెష్‌తో ప్రయోజనాలను వివరిస్తున్న సీఐఎఫ్‌టీ పరిశోధకుడు

చేప పిల్లలను పెద్ద ఎత్తున నాశనం చేయడం జరుగుతోంది. వలల ద్వారా కానీ, బోట్ల ద్వారా జరుగుతున్న చేపలవేట ద్వారా కానీ చేప పిల్లలు ధ్వంసమవుతున్నాయి. ఇది సముద్ర చేపల ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తోంది. అయితే దీనిని పూర్తిగా నివారించడం కష్టం.

అయితే చేపల పట్టేందుకు వాడే వలల్లో మార్పులు చేయడం ద్వారా కొంతవరకూ సమస్యను నివారించవచ్చును. డైమెండ్ ఆకారంలో ఉండే వలలకు బదులుగా చదరపు ఆకారంలో ఉండే నెట్స్ వాడటం ద్వారా కొంతవరకు సత్ఫలితాలు వస్తాయనడంలో సందేహం లేదు. ఇది నిరూపించబడింది కూడా. అందుకే నెట్ ఫిష్ సంస్థ స్క్వేర్ నెట్ ల వినియోగంపై మత్స్యకారులకు శిక్షణ, అవగాహన ఇవ్వడం జరుగుతోంది.

మత్స్యకారులకు, ప్రధానంగా నెట్ మెండర్లకు సీఐఫ్‌టీ నుండి సాంకేతిక సహకారం ఇవ్వడం జరిగింది. ప్రధాన హార్బర్లలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చదరపు మెష్ కాడ్ లను తయారు చేసేందుకు కావాల్సిన టెక్నాలజీ సీఐఎఫ్‌టీ అందించింది.

సీఐఎఫ్‌టీ వీరవాల్ అధికారుల సమన్వయంతో వరుసగా మే 22 మరియు 24 తేదీలలో వెరవాల్ మరియు పోర్ బందరులో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పడవల యజమానులు, స్కిప్పర్లు మరియు నెట్ మెండింగ్ కార్మికులతో సహా మొత్తం 61 మంది మత్స్యకారులకు ఇందులో శిక్షణ ఇచ్చారు.

ఇందులో పాల్గొన్న వారికి సీఐఫ్‌టీ యొక్క అధికారులు చేపలు పట్టడంలో ఉపయోగించే వివిధ రకాల వలలు మరియు వాటి నమూనాల గురించి వివరించారు. అంతేకాదు చేప పిల్లల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. స్క్వేర్ మెష్ కాడ్ పనితీరు గురించి వివరించారు.

సముద్ర వనరులను పరిరక్షించడానికి ట్రాల్ నెట్స్ లో స్క్వేర్ మెష్ కాడ్ ఎండ్‌ను ఉపయోగించాల్సిన అవసరాన్ని నెట్‌ఫిష్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ జిగ్నేష్ విసావాడియా వివరించారు. థీరీ శిక్షణ తర్వాత డైమండ్ మెష్ నెట్ ను స్క్వేర్ మెష్ కాడ్ అంచులుగా మార్చే సాంకేతికతపై శిక్షణ ఇచ్చారు. అనంతరం ట్రైనీలను వేర్వేరు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపు స్క్వేర్ మెష్ కాడ్ ఎండ్‌ను తామే తయారుచేసుకునేలా చేశారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి బి ఎ యాదవ్ ఎడ్యుకేషన్ & రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ట్రస్ట్ (BAYERD-FT) అధ్యక్షుడు, నెట్‌ఫిష్ సభ్యులు చొరవ తీసుకున్నారు.



△ స్క్వేర్ మెష్ ఫ్యాబ్రికేషన్‌పై చేపలు పట్టేవారికి శిక్షణ

# 'సముద్రంలో మత్స్యకారుల భద్రత' అవగాహన




సిఫ్నెట్ ఫ్యాకల్టీతో శిక్షణ పొందితున్న సభ్యులు

సముద్రంలో మత్స్యకారుల భద్రత మరియు విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నెట్ ఫిష్ మత్స్యకారులకు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించింది. మే 31 న పశ్చిమ బెంగాల్ లోని పూర్బా మెడినిపూర్‌లోని నిల్ పూర్‌లో "సముద్ర భద్రత మరియు నావిగేషన్"పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి స్థానికంగా ఉండే 39 మంది స్కిప్పర్లు / మెకనైజ్డ్ బెట్ డ్రైవర్లు హాజరయ్యారు. నెట్ ఫిష్ రాష్ట్ర సమన్వయకర్త అతాను రే, సముద్రంలో సురక్షితమైన మరియు భద్రత సంబంధించిన అంశాలను వివరించారు. ఫిషింగ్ వెసెల్స్ రిజిస్ట్రేషన్ మరియు లైసెన్సింగ్ ప్రాముఖ్యత వివరించారు. లైఫ్ జాకెట్, లైఫ్‌బాయ్, లైఫ్ రాఫ్ట్, డిస్ట్రెస్ అలర్ట్ ట్రాన్స్మిటర్ (DAT) వంటి వివిధ పరికరాల ఉపయోగం గురించి తెలియజేశారు. VHF, HF & MF ట్రాన్స్మిషన్ సిస్టమ్, కష్ట కాలంలో కమ్యూనికేషన్ ఎలా చేయాలన్న దానిపై వివరించారు.

అంతేకాదు రూల్స్ ఆఫ్ ది రోడ్స్ లో భాగంగా పగలు మరియు రాత్రి వేళల్లో ఉండే సిగ్నల్స్, నావిగేషన్ కు సంబంధించిన అంశాలను తెలియజేశారు. వారికి అవసరమైన శిక్షణా మెటీరియల్ అందజేశారు. ఇది కేవలం మత్స్యకారుల భద్రతకు మాత్రమే కాదు.. పడవల యొక్క నావిగేషన్ విషయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నెట్ ఫిష్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమంపై స్కిప్పర్స్ అభినందిందించారు. వీటి వల్ల ఎంతో ప్రయోజనం ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు.

మే ప్రారంభంలో, చీఫ్ ఎగ్జిక్యూటివ్, స్టేట్ కోఆర్డినేటర్లు మరియు రీసెర్చ్ అసిస్టెంట్లతో కూడిన నెట్ఫిష్ సిబ్బంది కొచ్చిలోని సిఫ్నెట్ వద్ద "సముద్ర భద్రత, నావిగేషన్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం"పై శిక్షణా కార్యక్రమం నిర్వహించి పాల్గొన్నారు. సెషన్ లక్ష్యం 'సేఫ్టీ ఎట్ సీ అండ్ సేఫ్ నావిగేషన్ పై విజ్ఞానం పెంచడం మరియు ఈ అంశంపై కొత్త సమాచారాన్ని సేకరించడం.

మే 7 మరియు 8 తేదీలలో జరిగిన రెండు రోజుల కార్యక్రమంలో మెరైన్ కమ్యూనికేషన్ సిస్టమ్స్, నావిగేషనల్ పరికరాలు, మెరైన్ సిగ్నల్స్, రహదారి నియమాలు మరియు సముద్ర భద్రతా పరికరాలు గురించి వివరించారు. ఈ శిక్షణలో కొన్ని మెరైన్ ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు ప్రాణాలను కాపాడే విధానం తెలియజేశారు. పరికరాలు ఉపయోగించి కాపాడే విధానం ప్రదర్శించారు.

తరువాత, ట్రైనీలను సిఫ్నెట్ నౌక – ప్రశిక్షని సందర్శనకు తీసుకువెళ్లారు. ఓడలో అందుబాటులో ఉన్న వివిధ నావిగేషనల్ సదుపాయాల పనితీరును కెప్టెన్ వివరించాడు. విద్యార్థులకు వర్చువల్ శిక్షణ ఇవ్వడానికి సిఫ్నెట్ వద్ద ఏర్పాటు చేసిన నమూనా వ్యవస్థను పరిశీలించే అవకాశం కల్పించారు. ఇది ఈ శిక్షణలో ఎంతో దోహదపడింది. మత్స్యకారులకు సముద్ర భద్రతా శిక్షణ విషయంలో నెట్ ఫిష్ స్వావలంబన కలిగి ఉంది.

పశ్చిమ బెంగాల్ లో నెట్ ఫిష్ చేత సముద్ర భద్రత అవగాహనా కార్యక్రమం

**ఫోకస్** ఏరియా

## ఆక్వా కల్చర్ సైన్స్ ఆక్వా సాగు నమోదులో భాగంగా భాగస్వాముల సదస్సు

ఎగుమతుల్లో గుర్తించదగిన అంశాలు మరియు ఎంపిఇడిఎ ప్రారంభించిన నమోదు కార్యక్రమం గురించి తెలియజేయడానికి జూన్ 22 న వెస్ట్ బెంగాల్ లోని ఆక్వాకల్చర్ హబ్ అయిన కొంటైలో భాగస్వామ్య సదస్సు జరిగింది. ఇందులో 50 మందికి పైగా పాల్గొన్నారు.

EU కి ఎగుమతులకు PHT తప్పనిసరి అవసరాలలో ట్రేసిబిలిటీ ఒకటి. ఎగుమతుల ప్రయోజనాలు కాపాడాలంటే నియమాలు పాటించాల్సిందే. ఎస్.ఐ.ఎం.పి.లో భాగంగా అలమెరికా ఎగుమతుల్లో రొయ్యలు భాగమైన తర్వాత ఇది మరింత అవసరంగా మారింది.

కోల్ కతాలోని రీజినల్ డివిజన్ ఎంపిఇడిఎ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆర్కిమాన్ లాహిరి ఈ సదస్సును ప్రారంభించి, ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. డాక్టర్ దేబాషిష్ రాయ్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్, సబ్ రీజినల్ డివిజన్, కొంటై; రామ్కృష్ణ సర్దార్, అసిస్టెంట్ డైరెక్టర్, మత్స్య శాఖ, తూర్పు మదీనిపూర్ జిల్లా; కోల్ కతాలోని ప్రాంతీయ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ మిస్టర్ జాన్సన్ లు ఇందులో మాట్లాడారు.

అనంతరం, మిస్టర్ ఆర్కిమాన్ లాహిరి ప్రపంచవ్యాప్తంగా రొయ్యల ధరలు తగ్గడానికి కారణాల గురించి వివరించారు. ఆక్వా ఉత్పత్తుల యొక్క ట్రేసిబిలిటీ గురించి కూడా ఆయన వివరించారు. ఎంపిఇడిఎ చేపట్టిన ఆక్వా సాగు నమోదు పథకం గురించి ఆయన వివరంగా చెప్పారు. వివిధ దేశాలకు దిగుమతి అవుతున్న ఆక్వా ఉత్పత్తులలో యాంటీబయాటిక్స్ ను గుర్తించడం వల్ల కంటైనర్లను తిరస్కరించడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో భారీగా పాల్గొనడంతో పాటు నమోదు చేసుకుని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆక్వాకల్చర్ నమోదు కార్డులను శాంపిల్ సమావేశంలో ప్రదర్శించారు.

అభిప్రాయాలు పంచుకున్న తర్వాత దీనిపై ప్రజంటేషన్ ఇచ్చారు.



డివిజన్ ఎంపిఇడిఎ కోల్ కొతా డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆర్కిమాన్ లాహిరి

# రొయ్యల పెంపకాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఎంపెడా విస్తరణ

సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (MPEDA) పసిఫిక్ వైట్ రొయ్యల (L. వన్నామీ) కోసం ఆక్వాటిక్ క్వారంటైన్ ఫెసిలిటీ (ఏక్యూఎఫ్) ను విస్తరించడానికి సిద్ధమైంది. తద్వారా దేశంలో రొయ్యల ఉత్పత్తిని సంవత్సరానికి 3 నుండి 3.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పెంచుతుందని మరియు మత్స్య ఎగుమతుల ద్వారా అధిక ఆదాయాన్ని పొందుతుందని భావిస్తున్నారు.

భారత ప్రభుత్వ పశుసంవరక, పాడి పరిశ్రమ, మత్స్య శాఖ కార్యదర్శి శ్రీ తరుణ్ శ్రీధర్ జూన్ 13వ చెన్నైలోని నీలంగరై వద్ద ఏక్యూఎఫ్ IV వ దశకు పునాదిరాయి వేశారు.

ఎంపిఇడిఎ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ రాజీవ్ గాంధీ సెంటర్ ఆఫ్ ఆక్వాకల్చర్ (ఆర్‌జిసిఎ) వద్ద ఏర్పాటు చేయబోయే ఎక్యూఎఫ్ దశ– IV లో ఆరు క్యూబికల్స్, మూడు రిసీవింగ్ ఏరియా, మరియు ఫ్యూమిగేషన్ రూమ్ సహా ఒక ప్యాకింగ్ ఏరియా ఉంటుంది. సంవత్సరానికి 1,23,750 బ్రూడర్లను అందించేందుకు సహాయపడుతుంది.



పశ్చిమ బెంగాల్, కాంటాయ్‌లో వాటాదారుల భేటీ




ఎంపిఇడిఎ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బి. నరసింహారావు ప్రసంగం

వైట్లెగ్ ష్రిమ్ప్ లేదా కింగ్ ప్రాన్ అని కూడా పిలువబడే ఎల్. వన్నమీ, యుఎస్, యూరప్ మరియు ఇతర ప్రపంచ మార్కెట్లలో డిమాండ్ ఉన్న జాతి రొయ్యలు. దీని బ్రూడర్ నిల్వలు ప్రధానంగా యుఎస్ఎ నుండి దిగుమతి అవుతాయి మరియు ఈ స్థానికేతర జాతులను భారతదేశంలోకి ప్రవేశపెట్టడానికి నియంత్రిత పద్ధతిని సులభతరం చేయడానికి నీలంకరై వద్ద ఏక్వ్యాఫ్ 2009 లో స్థాపించబడింది.

భారతదేశంలో ఆక్వాకల్చర్‌కు ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు ప్రోత్సహించడానికి "బ్లూ రివల్యూషన్" లో భాగంగా వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఏక్వ్యావేఫ్ కి నిధులు ఇచ్చిందని తరుణ్ శ్రీధర్ అన్నారు. గుజరాత్, ఒడిశా, మహారాష్ట్ర, కేరళ సహా ఇతర రాష్ట్రాల్లో ఎల్. వన్నమీ సాగుకు ఇది సహాయపడుతుందన్నారు.

భారతదేశం నుండి మత్స్య ఉత్పత్తి మరియు ఎగుమతిలో గణనీయమైన వృద్ధిని సాధించడానికి ఎంపెడా మరియు ఆర్‌జీసీఏ లకు అవసరమైన సాయాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఇప్పటివరకూ ఏక్వ్యాఎఫ్ సెంటర్ ద్వారా విజయవంతంగా 11 లక్షల ఎల్.వన్నామీ బ్రూడర్స్ అందించడం జరిగిందని ఎంపెడా ఛైర్మన్ మరియు ఆర్.జి.సి.ఏ., ప్రెసిడెంట్ డాక్టర్. ఏ.జయతిలక్ తెలిపారు. అదనంగా కల్పిస్తున్న సదుపాయాలు రొయ్యల సాగుతో పాటు ఎగుమతుల్లో గణనీయమైన ప్రగతికి కారణమవుతుందన్నారు.

భారతదేశం నుండి సముద్ర ఎగుమతులు 6 బిలియన్ యుఎస్ డాలర్లకు పైగా గరిష్ట స్థాయికి చేరుకుంటాయన్నారు. పరిమాణంలో కూడా రికార్డు స్థాయిలో 1.27 మిలియన్ టన్నులకు చేరుకుంటాయని ఆయన పేర్కొన్నారు. ఆక్వాకల్చర్‌లో కొత్త కార్యక్రమాలు, ఏక్వ్యాఎఫ్ విస్తరణ వంటివి చేపట్టడం వల్ల 2022 నాటికి సముద్ర ఎగుమతుల నుండి 10 బిలియన్ యూఎస్ డాలర్ల లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. తమిళనాడు ప్రభుత్వ పశుసంవరక, పాడి, మత్స్య శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. గోపాల్, ఏక్వ్యాఎఫ్ కి రాష్ట్రం నుండి పూర్తి సహకారం లభిస్తుందని హామీ ఇచ్చారు.

ఆక్వాకల్చర్ సాగులో నిషేధిత యాంటీబయాటిక్స్ వాడకంపై అవగాహన ప్రచారం

ఎంపెడా సబ్ రీజినల్ డివిజన్, కార్వార్ జూన్ 28 న ఉత్తర్కన్నడ జిల్లాలోని కార్వార్ తాలూకాలోని మక్కేరి మరియు సుల్తాన్పూర్ వద్ద ఆక్వాకల్చర్ పొలాలలో నిషేధిత యాంటీబయాటిక్స్ వాడకంపై అవగాహన కల్పించడానికి రెండు కార్యక్రమాలను నిర్వహించింది.

కార్వార్‌లోని ఎంపెడా సబ్ రీజినల్ డివిజన్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీ జి. రామర్, భారత ప్రభుత్వ పశుసంవరక, పాడి పరిశ్రమ మరియు మత్స్య శాఖ నోటిఫికేషన్ ప్రకారం నిషేధించిన యాంటీబయాటిక్స్ జాబితాను సమర్పించారు. వేరే దేశానికి ఎగుమతి చేసినప్పుడు ఈ ఔషధాల వాడకం ఎలా ప్రభావం చూపుతుందో ఆయన వివరించారు. ఆక్వాకల్చర్ వినియోగం కోసం మార్కెట్లో లభించే ఫీడ్ బైండర్, ప్రోబయోటిక్స్, నీ యాంటీబయోటిక్స్, ఫీడ్ మరియు హెల్త్ బూస్టర్లు వంటి వాటిలో నిర్దిష్టంగా యాంటీబయాటిక్స్ ఎలా గుర్తించాలో ఆయన స్పష్టం చేశారు.

చేపలచెరువు స్థాయిలో జాగ్రత్తలు, ప్రాముఖ్యత మరియు అవసరాన్ని జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఎం. శిరోద్కర్ వివరించారు. జంతువుల ఆరోగ్యంతో పాటు వినియోగదారులపై కూడా ఇటువంటి ఔషధాల ప్రభావాన్ని ఆయన వివరించారు

మధ్యాహ్నం మక్కేరి గ్రామంలో మరియు ఆ తర్వాత సుల్తాన్‌పూర్ గ్రామంలో జరిగిన వర్క్‌షాపులో వరసగా 15 మరియు 14 మంది పాల్గొన్నారు. ఇందులో పలువురు పారిశ్రామికవేత్తలున్నారు.

# బహుళ జాతుల ఆక్వాకల్చర్ కాంప్లెక్స్ ప్రారంభించనున్న ఎంపెడా



△ వ్యాధులు సోకని బ్రూడ్‌స్టాక్‌ను సేకరించడానికి ఒక యూనిట్ త్వరలో ఏర్పాటు చేయబడుతుంది.

మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంపిఇడిఎ) దేశంలో చేపల ఉత్పత్తిలో విప్లవాత్మకమైన మార్పుల లక్ష్యంతో బహుళ జాతుల ఆక్వాకల్చర్ కాంప్లెక్స్ ను వల్లర్పాడంలో ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది.

8.5 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ సుదపాయంలో 6–7 వాణిజ్యపరంగా ముఖ్యమైన జాతుల బ్రీడ్స్ / ఫింగరిలింగ్స్ ఉత్పత్తి చేస్తుంది. అధికంగా ఎగుమతి డిమాండ్ కలిగి ఉంటాయి. ఈ జాతిలో టైగర్ రొయ్యలు, ఆసియా సీబాస్, పోంపానో, కోబియా, జన్యుపరంగా మెరుగైన ఫార్మ్డ్ టిలాపియా (జిఫ్ట్), మడ్ పీత మొదలైనవి ఉన్నాయి.

ఎంపిఇడిఎ చైర్మన్, ఎ జయతిలక్ మాట్లాడుతూ టైగర్ రొయ్యల హేచరీ సంవత్సరానికి 20 మిలియన్ల వ్యాధి రహిత అధిక ఆరోగ్య విత్తనాల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు.

"ఈ ప్రయత్నం ద్వారా రెండు దశాబ్దాల తరువాత బ్లాక్ టైగర్ రొయ్యల పెంపకాన్ని పునరుద్ధరిస్తుంది. ఖచ్చితంగా భారీ ఆదాయాన్ని తెస్తుంది, ఎందుకంటే మంచి నాణ్యత గల టైగర్ రొయ్యల కోసం డిమాండ్ పెరుగుతోంది. ధర అంతర్జాతీయ మార్కెట్లలో, ముఖ్యంగా జపాన్ మరియు యూరోపియన్ యూనియన్లలో చాలా ఎక్కువగా ఉంది" అని ఆయన చెప్పారు.

బ్లాక్ టైగర్ రొయ్యల పెంపకాన్ని చేపట్టేటప్పుడు ప్రధాన అవరోధాలలో ఒకటి ఆరోగ్యకరమైన, వ్యాధి లేని విత్తనాలు లేకపోవడం. కొచ్చిలోని ఈ సౌకర్యం దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఇలాంటి సౌకర్యాలను నెలకొల్పడానికి మార్గం సుగమం చేస్తుంది.

బ్లాక్ టైగర్ రొయ్యలకు వరి సాగు లేని సమయంలో కేరళలోని సాంప్రదాయ వ్యవసాయ విధానాలలో 'పోకలి పదాశేకర్మ్స్' అని పిలువబడే సంస్కృతికి ఉత్తమమైన జాతిగా డిమాండ్ ఉంది. ఎస్పీఎఫ్ బ్రూడ్‌స్టాక్‌ను ఉపయోగించడం ద్వారా హేచరీ వెంటనే 'పి మోనోడాన్' వ్యాధి లేని విత్తనాలను ఉత్పత్తి చేస్తుందని జయతిలక్ చెప్పారు.

హేచరీని వినూత్న నమూనాలో రూపొందించారు, డిమాండ్‌ను బట్టి, ఈ సదుపాయాన్ని ఇతర మంచినీరు / మెరైన్ ఫిన్ ఫిష్ లేదా సీబాస్, కోబియా, పోంపానో, గ్రూపర్, స్కాంపి, గిఫ్ట్ మొదలైన షెల్ ఫిష్‌ల విత్తనోత్పత్తికి ఉపయోగించుకోవచ్చు.

మొత్తం బయో–సెక్యూర్డ్ హేచరీలో రిజర్వాయర్లు, వాటర్ ఫిల్ట్రేషన్ యూనిట్, మైక్రోఆల్గే ల్యాబ్స్, ఆర్టెమియా విభాగం, పరిపక్వత విభాగం, లార్వెల్ పెంపకం మరియు లార్వా అనంతర పెంపకం యూనిట్లు మరియు చికిత్సా వ్యవస్థ వంటి అన్ని అవసరమైన సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. ●

www.business-standard.com

**ఫోకస్** ఏరియా

# కృష్ణా జిల్లాలో అవగాహన కార్యక్రమం




ఎంపెడా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బి. నరసింహారావు గారి చేతుల మీదుగా నమోదు మరియు పంపిణీ

ఆక్వాకల్చర్‌లో యాంటీబయాటిక్స్ వాడకాన్ని గుర్తించే విషయంలో అవగాహన కల్పించడానికి ఎంపిఇడిఎ, రీజినల్ డివిజన్ విజయవాడ ఆద్వర్యంలో కృష్ణా జిల్లా నాగయలంక మండలంలోని బావదేవరపల్లి గ్రామంలో వర్క్ షాప్ నిర్వహించారు. మే 16న జరిగిన ఈ సమావేశానికి యాభై మంది రైతులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ఎంపిటిసి (మండల్ పరిషత్ టెరిటోరియల్ నియోజకవర్గాలు) బొండాడ గణపతి రావు ప్రారంభించారు. యాంటీబయాటిక్ అవశేషాలు మరియు రొయ్యల పెంపకంలో ఉత్తమ నిర్వహణ పద్ధతులు సమస్యలపై మాట్లాడారు. మరియు వ్యాధులను ఎదుర్కోవటానికి బయో భద్రతా పద్ధతులపై రైతులను ఆయన హెచ్చరించారు.

రొయ్యల పెంపకంలో యాంటీబయాటిక్స్ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి ఎంపిఇడిఎ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బి. నరసింహారావు వివరించారు మరియు సీ బాస్, మాడ్రోవ్ పీత వంటి ఆక్వాకల్చర్ కోసం అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ జాతుల గురించి రైతులకు వివరించారు.

పండించిన రొయ్య పదార్థాలను అవనిగడ్డ ప్రాంతంలో ఉంచడానికి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని సొసైటీ అధ్యక్షుడు శ్రీ నాయుడు ఎంపిఇడిఎను అభ్యర్థించారు. ఈ ప్రాంతంలో వేల ఎకరాల్లో రొయ్యలసాగవుతున్నాయన్నారు. దీని వల్ల రైతులకు మంచి రేటు ఉన్నప్పుడు తమ ఉత్పత్తిని విక్రయించడానికి ఇది సహాయపడుతుందన్నారు.

ఎన్ఎఎస్‌సీఏ ఫీల్డ్ మేనేజర్ శ్రీ రాజేష్, ఎన్ఎఎస్‌సీఏ కార్యకలాపాలు, ఆక్వాకల్చర్లో సంఘాల ఏర్పాటు ప్రాముఖ్యతను వివరించారు.

ఇంటరాక్షన్ సెషన్లో రైతులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఎగుమతిదారులు సిండికేట్ గా మారి ధరను భారీగా తగ్గిస్తున్నారని, ఫలితంగా నష్టం వాటిల్లుతుందన్నారు. ఎగుమతిదారులతో సంప్రదించి కనీస హామీ ధరను నిర్ణయించేలా ఏర్పాట్లు చేయాలని రైతులు ఎంపిఇడిఎ అధికారులను అభ్యర్థించారు. సరఫరా మరియు డిమాండ్ ఆధారంగా ధరలను మార్కెట్ నిర్ణయిస్తుందని అధికారులు ఈ సందర్భంగా రైతులకు వివరించారు.

రైతులతో ఇంటరాక్షన్ సెషన్ తరువాత, ఆక్వా ఫార్మ్ ఎన్‌రోల్ మెంట్ వివరాలను, ఆక్వా రైతులకు మారదర్శకాలకు సంబంధించిన బుక్‌లెట్ మరియు యాంటీబయాటిక్ బ్రోచర్ పంపిణీ చేశారు.

ఎంపిఇడిఎ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బి. నరసింహారావు ప్రసంగం




ఎంపెడా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బి. నరసింహారావు గారి ఉపన్యాసం

CIFT

# ఐసీఏఆర్-సీఐఎఫ్‌టీ ద్వారా సీఫుడ్ డెలివరీ మరియు రిటైల్ అవుట్లెట్ వద్ద టేబుల్ టాప్ ఫిష్ డెస్కలింగ్ మెషీన్ సాంకేతిక సహకారం మరియు పనితీరు



సముద్ర ఆహార పంపిణీ మరియు రిటైల్ అవుట్లెట్ ప్రారంభోత్సవంలో డాక్టర్ రవిశంకర్ సి.ఎన్. డైరెక్టర్, ఐసిఎఆర్–సిఫ్ట్

ఐసిఎఆర్–సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ, కొచ్చిన్ మోటారు ఆపరేటెడ్ టేబుల్ టాప్ ఫిష్ డెస్కలింగ్ మెషీన్ను అభివృద్ధి చేసింది (5 కిలోల సామర్థ్యం). ఈ యంత్రం సముద్రం నుండి మంచినీటి జాతుల వరకు సార్డిన్, టిలాపియా, రోహు వంటి అన్ని జాతుల చేపల నుండి వ్యర్థాలను తొలగిస్తుంది. యంత్రం యొక్క శరీరం స్టెయిన్లెస్ స్టీల్ (ఎస్ఎస్) స్క్వేర్ నాళం ద్వారా తయారు చేయబడింది. గ్రేడ్ స్టీల్ (ఎస్ఎస్ 304). 20–30 ఆర్‌పిఎమ్ అవసరమైన డ్రమ్ వేగాన్ని సాధించడానికి సరైన బెల్ట్ తగ్గింపు విధానంతో ఇది 0.5 హెచ్‌పి ఎసి మోటారును కలిగి ఉంది.

11 జూన్, 2018 న జిఎస్‌టి మినహాయించి డెస్కలింగ్ మెషీన్ మొత్తం ఖర్చు సుమారు రూ .35,000 / – వరకూ అయింది. ఐసిఎఆర్–సిఫ్ట్ సముద్ర ఆహార ప్రాసెసింగ్ మరియు ప్యాకేజింగ్ కోసం ఈ సాంకేతిక సహకారం అందించింది. డాక్టర్ జార్జ్ నినాన్, ఐ / సి ఎబిఐ, ఐసిఎఆర్–సిఫ్ట్ మరియు కొచ్చిన్ లోని ఐసిఎఆర్–సిఫ్ట్ యొక్క ఇతర సిబ్బంది సమక్షంలో సీ ఫుడ్ డెలివరీ మరియు రిటైల్ అవుట్లెట్ ను డైరెక్టర్ డాక్టర్ రవిశంకర్ సి.ఎన్ అధికారికంగా ప్రారంభించారు.

# మత్స్యశాఖ అధికారుల కోసం ఈఐసీ మరియు సీఐబీఏ ఆధ్వర్యంలో సంయుక్త నైపుణ్య శిక్షణా కార్యక్రమం

మత్స్య ఉత్పత్తుల నుండి భారత ఎగుమతి ఆదాయాలు 2016–17లో అన్ని కాలాల గరిష్ట స్థాయి, 8 37,871 కోట్లకు (5.7 బిలియన్ డాలర్లు) చేరుకున్నాయి, వృద్ధి పథాన్ని ఉంచడం, దిగుమతి చేసుకునే దేశాలు ప్రతిపాదించిన కఠినమైన ఆహార భద్రతా ప్రమాణాలను పాటించడం మరియు శానిటరీ మరియు ఫైటోసానిటరీ (ఎస్పీఎస్) పర్యావరణ వ్యవస్థలు అనుకూలంగా ఉత్పత్తులు ఉండడంతో ఆదాయం పెరిగింది. మొత్తం ఎగుమతుల్లో 70% రొయ్యలు కలిగిఉన్నాయి. ఎగుమతి విలువ మొత్తం రూ.25 వేల కోట్లు.

రొయ్యల సాగు చేసే రైతులకు రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాల మత్స్య శాఖల మెరుగైన నిర్వహణ పద్ధతులను (బిఎంపి) అవలంబించడంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా ఐసిఎఆర్–సిఐబిఎ చెన్నైలో 7–11 మే 2018లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలు ఇందులో పాల్గొన్నాయి. ఇందులో పాల్గొన్న వారికి ప్రాసెసింగ్ కేంద్రాలు మరియు ప్రధాన దిగుమతి దేశాలు అమలుచేసే ప్రమాణాలు, నాణ్యత నిబంధనలపై అవసరమైన శిక్షణ ఇచ్చారు.

పాల్గొన్నవారిని ఉద్దేశించి, సిఐబిఏ డైరెక్టర్ డాక్టర్ కె. కె. విజయన్, ఆక్వాకల్చర్ ఉత్పత్తి మరియు ఆహార భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో మత్స్య పరిశోధన సంస్థలు మరియు ప్రచార సంస్థల కలిసి పనిచేయడాన్ని ప్రస్తావించారు. ఉత్పత్తిదారులు, వ్యాపారులు, మరియు ప్రాసెసర్ల మధ్య సమన్వయం అవసరాన్ని గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో మత్స్యశాఖ అధికారులు ఆక్వా కల్చర్ ప్రొడక్షన్స్, నాణ్యతను నిర్ధారించడంలో ప్రధాన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు బలంగా చెప్పారు. ప్రాథమిక ఉత్పాదక వ్యవస్థల నుండి కలుషితాలను తొలగించడం ద్వారా దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లలో మన ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంటుందని ఈఐసీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. కె. సక్సేనా తన ప్రసంగంలో ప్రసంగించారు. ఉప్పునీటి ద్వారా మత్స్య సంపద ఉత్పత్తిలో బీఎంపీ లను సమర్థించడంలో మరియు మత్స్య విస్తరణ అధికారుల నైపుణ్యాలను పెంచడంలో ఈఐసీ తో చేతులు కలపడానికి సీఐబీఏ చేసిన కృషిని ఆయన ప్రస్తుతించారు. ఈ కార్యక్రమాన్ని సిఐబిఎ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి. కె. పాటిల్ మరియు ఈఐసీ – ఈఐఏ చెన్నై జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జె. ఎస్. రెడ్డి సమన్వయపరిచారు.

- ICAR-CIBA




సీఐబీఏ–ఈఐసీ శిక్షణలో మాన్యువల్ విడుదల

# అన్ని జాతుల షార్క్ ఫిన్ ఎగుమతిని నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను సమర్ధించిన కేరళ హైకోర్టు



షార్క్ ఫిన్ ఎగుమతిని నిషేధించిన కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్‌ను కేరళ హైకోర్టు సమర్థించింది. అతితక్కువ మంది వినియోగదారుల ఆహార అవసరాలను తీర్చడానికి 'సొరచేపలను టోకుగా చంపడం' మంచిది కాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఆంటోనీ డొమినిక్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వును సమర్థించింది. అన్ని జాతుల సొరచేపలను ఎగుమతి చేయడాన్ని నిషేధిస్తూ కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ జారీ చేసిన 2015 నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా దాఖలైన సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది.

భారతదేశంలో అన్ని జాతుల సొరచేపలను వేటాడటంపై నిషేధం ఉంది. అంతరించిపోతున్న జంతువుగా పరిగణించి మొదట 2001లో నిబంధన ప్రవేశపెట్టారు. అయితే అదే ఏడాది నిరసనలు, ముఖ్యంగా మత్స్యకారుల సంఘాల నుండి వ్యతిరేకత రావడంతో నిబంధనలు సడలించారు. తర్వాత మళ్లీ షార్క్ ఫిన్ ఎగుమతిని నిషేధిస్తూ 2015 లో ఉత్తర్వులు ఇచ్చారు.

మెరైన్ ఫిన్స్ నిషేధం కారణంగా స్థానిక మార్కెట్లో మత్స్యకారుల నుండి కొనుగోలు చేయలేకపోతున్నామని.. వాణిజ్యంలో తమ ప్రాథమిక హక్కులకు భంగమని వ్యాపారులు వాదించారు. అయితే కేంద్ర ప్రభుత్వం సంబంధిత అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే నిషేధం ఉత్తర్వులు ఇచ్చిందని.. రిట్ పిటిషన్‌ను జస్టిస్ ఎ ముహమ్మద్ ముస్తాక్ తోసిపుచ్చారు.

నోటిఫికేషన్ ను సమర్థిస్తూ, జస్టిస్ డామా శేషాద్రి నాయుడు తన తీర్పులో ఇలా అన్నారు: "భారతదేశం ఏ దశలోనైనా, షార్క్ ఫిన్నింగ్ లేదా సొరచేపలను సామూహికంగా చంపడానికి పర్యావరణ పరిరక్షణ, వృక్షజాలం మరియు జంతుజాలం యొక్క సం - రక్షణ మరియు పర్యావరణ సమతుల్యత యొక్క నిర్వహణ పద్ధతులు అనుకూలించవు. జీరో-సహనాన్ని కోరుతుంది." చేపలు పట్టడంపై ఆధారపడే వారి డిమాండ్లకు ప్రభుత్వం అస్పష్టంగా ఉందని మేము చెప్పలేము. అలాగని ప్రమాదకర విధానాన్ని అవలంబించలేమన్నారు. 11.7.2001 నాటి నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వం మొత్తం నిషేధాన్ని విధించింది; తరువాత ఇది సవరించబడింది: సవరించిన నోటిఫికేషన్, తేదీ 05.12.2001. కేవలం తొమ్మిది జాతుల సొరచేప ఎగుమతిని నిషేధించారు. 13 సంవత్సరాల విరామం తరువాత, ప్రభుత్వం మొత్తం నిషేధాన్ని మరోసారి ప్రవేశపెట్టింది. తిరిగి ప్రవేశపెట్టడంపై నిషేధానికి కారణాలు స్పష్టంగా ఉన్నాయి.

షార్క్ ఫిన్ పై ఎగుమతిని నిషేధించినప్పటికీ, దేశీయ వినియోగం కోసం షార్క్ వేటను నోటిఫికేషన్ నిషేధించదని కోర్టు పేర్కొంది. "షార్క్ మాంసం, మనం అంగీకరించాలి, అయితే ఇది భారతీయులకు ప్రధానమైన ఆహార ఉత్పత్తి కాదు. చేపల వినియోగదారులలో షార్క్ మాంసాన్ని ఇష్టపడేవారు అతికొద్దిమంది మాత్రమే. కాబట్టి, అటువంటి అతితక్కువ వినియోగదారుల అవసరాలను తీర్చడానికి, సొరచేపలను టోకుగా చంపడం సాధ్యం కాదు. దీని వల్ల జాతులు అంతరించడం, అదృశ్యమయ్యే ప్రమాదం ఉంది." అని కోర్టు అభిప్రాయపడింది.

www.livelaw.in

# ఐసీఏఆర్-సీఐబీఏ తన మొట్టమొదటి ఆక్వాకల్చర్ రీసెర్చ్ సెంటర్‌ను గుజరాత్‌లోని పశ్చిమ తీరంలో నవసరి అగ్రికల్చర్ యూనివర్శిటీ క్యాంపస్‌లో ప్రారంభించింది.



△ ఎన్‌జీఆర్‌సీ జ్యోతి ప్రజ్వలన

ఐసిఎఆర్–సిఐబిఏ నవసరీ–గుజరాత్ పరిశోధనా కేంద్రాన్ని (ఎన్‌జిఆర్‌సి) నవ్‌సరి వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఎన్ఐయు) క్యాంపస్ లో ప్రారంభించింది. నవ్‌సరిలో 2018 జూన్ 7 న డాక్టర్ జె.కె. జెనా, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఫిషరీస్), ఐసిఎఆర్, సమక్షంలో. ఆర్. సి. పటేల్, శాసనసభ సభ్యుడు, నవసరి, డాక్టర్ సి.జె.డంగారియా, వైస్ ఛాన్సలర్, ఎన్ఎయు మరియు డాక్టర్ కె.కె. విజయన్, డైరెక్టర్, ఐసిఎఆర్–సిబా, చెన్నై కలిసి ప్రారంభించారు.

మిస్టర్ ఆర్.సి. పటేల్ నవ్సరి శాసనసభ సభ్యుడు అధ్యక్షోపన్యాసం చేశారు. నవ్సరిలో సీఐబీఏ పరిశోధనా కేంద్రాన్ని స్థాపించడంపై ఆనందాన్ని వ్యక్తం చేశారు. తక్కువ ఖర్చుతో కూడుకున్న మరియు నాణ్యమైన ఫీడ్ మరియు వ్యాధుల నిర్వహణలో మెరుగైన రొయ్యల సాగుకు కావాల్సిన ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడానికి సాయం కోరింది. గుజరాత్ వ్యవసాయ రంగం, తద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు.

ఆక్వా రైతులకు వ్యవసాయానికి లభించే ప్రయోజనాలను పొందటానికి ఆక్వాకల్చర్‌కు వ్యవసాయ హోదా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఫారసు చేయాలని ఐసిఎఆర్‌ను అభ్యర్థించారు. ఎన్.ఏ.యు. క్యాంపస్‌లో స్థాపించబడిన సీఐబీఏ సెంటర్ నుండి గరిష్ట ప్రయోజనం పొందే ప్రాంతం నవసరి అవుతుందన్నారు.

నవ్సరీ అగ్రికల్చరల్ యూనివర్శిటీ క్యాంపస్‌లో ఎన్ఆర్‌జిసిని ఏర్పాటు చేసినందుకు వైస్ ఛాన్సలర్ మరియు ఎన్ఐయు అధికారులందరికీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఫిషరీస్) డాక్టర్ జె. కె. జెనా కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక మరియు ఆహార భద్రత మరియు ఉద్యోగ అవకాశాలతో పాటు ఆహార భద్రతను ఇచ్చే రంగం ఆక్వాకల్చర్ అన్నారు.

ఆక్వాకల్చర్ రంగం అభివృద్ధిలో సంస్థల మధ్య సమన్వయం కోసం ఐసిఎఆర్ కృషి చేస్తోంది మరియు రైతులతో కలిసి పనిచేయాలని సిఐబిఏ మరియు ఎన్ఎయు శాస్త్రవేత్తలను కోరారు. తద్వారా ఫిష్ ఫర్ ఆల్ ఫర్ ఎవర్ ఎవర్ సాధించవచ్చున్నారు. ఆక్వాకల్చర్ రైతుల అవసరాలను తీర్చడంలో సిఐబిఎ, ఎన్ఐయు కలిసి పనిచేయడానికి ఉన్న అవకాశాలను ఎన్ఐయు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. జె. దంగారియా నొక్కిచెప్పారు. రైతుల ప్రయోజనం కోసం ఖర్చుతో కూడుకున్న సాంకేతిక పరిజ్ఞానాలకు అందిపుచ్చుకోవడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

పశ్చిమ తీరంలో సిఐబిఏ కేంద్రం ప్రాముఖ్యతను సిఐబిఎ డైరెక్టర్ డాక్టర్ కెకె విజయన్ తెలియజేశారు. నాణ్యమైన విత్తనోత్పత్తి, ఫీడ్ టెక్నాలజీ మరియు జలచరాల ఆరోగ్యంపై కావాల్సిన నైపుణ్యం సిఐబిఎకు ఉందన్నారు. మరియు ఎన్ఐయు మరియు సిఐబిఎ – మత్స్య కళాశాల మధ్య భాగస్వామ్యం, సమన్వయం అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ ప్రాంతంలోని ఆక్వా రైతులకు సాంకేతిక సహాయాన్ని అందించడంలో ఇవి ముందుండాలన్నారు.

సీఐబీఏ మద్దతుతో గుజరాత్ ఆక్వాఫార్మర్స్ మరియు సీఐబీఏ వ్యాపారులను ప్రోత్సహించడంతో పాటు గుజరాత్ రాష్ట్రం ఆక్వాకల్చర్ ఉత్పత్తిని రెట్టింపు చేయగల సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. ఉప్పునీటి ఆక్వాకల్చర్ యొక్క అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన ఆకాంక్షించారు. సీఫుడ్ ఎగుమతిలో మంచి వృద్ధి రేటుతో 2017 సంవత్సరంలో రూ.37,000 కోట్లు మైలురాయి దాటుతుందన్నారు.

ఈ సందర్భంగా, కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ, సెక్రటరీ డాక్టర్ సి. గోపాల్. చెన్నై, ఐసిఎఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (ఫిషరీస్) డాక్టర్ ప్రవీణ పుత్ర మరియు పశువైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎన్.హెచ్. నవసరి వ్యవసాయ విశ్వవిద్యాలయ సహకారంతో ఉప్పునీటి రైతుల ముఖాముఖి నిర్వహించారు. ఈ ప్రాంతంలోని ఎంపిక చేసిన రైతులకు నేల, వాటర్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.

అంతకుముందు చెన్నైలోని ఐసిఎఆర్–సిఐబిఏ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి. కె. పాటిల్ అతిథులకు స్వాగతం పలికారు. మరియు ఐసిఎఆర్– సిఐబిఏ శాస్త్రవేత్త శ్రీ పంకజ్ పాటిల్ ఓట్ ఆఫ్ థ్యాంక్స్ తెలిపారు.

CIFT •

# 2017 లో పెరిగిన సముద్ర చేపల ఉత్పత్తి. ఏడాదిలో 5.6 శాతం పెరిగింది



సముద్ర చేపల ఉత్పత్తి 2017 లో భారతదేశం మరోసారి పునరుజ్జీవం సాంపదించిందది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 5.6 శాతం పెరుగుదల నమోదైంది. సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిఎంఎఫ్ఆర్ఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2017 లో భారతదేశంలో మొత్తం సముద్ర చేపల ఉత్పత్తి (అండమాన్ మరియు నికోబార్ మరియు లక్షద్వీప్ ద్వీపాలను మినహాయించి) 3.83 మిలియన్ టన్నులు. గుజరాత్ వరుసగా ఐదవ సంవత్సరం 7.86 లక్షల టన్నులు (మొత్తం ల్యాండింగ్లలో 20.5 శాతం)లో ముందుంది. తమిళనాడు మరియు కేరళ తరువాత స్థానంలో ఉన్నాయి.

2012 లో రికార్డు స్థాయిలో ల్యాండింగ్ అయిన తర్వాత మళ్లీ ఇదే అత్యధిక ఉత్పత్తి. తమిళనాడు మినహా అన్ని సముద్ర తీర రాష్ట్రాలలో ఉత్పత్తి మెరుగుపడింది. కేంద్రపాలిత ప్రాంతాలైన పుదుచ్చేరి మరియు డామన్ మరియు డయులలో బాగా తగ్గింది.

పశ్చిమ తీరప్రాంత రాష్ట్రాల్లో ముఖ్యంగా కేరళలో ఆయిల్ సార్డిన్ ఈసారి సముద్ర చేపల ఉత్పత్తిని మెరుగుపరచడంలో ప్రధాన పాత్ర పోషించింది.

అయితే, 2016 తో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లో 83 శాతం, తమిళనాడులో 36 శాతం తగ్గడంతో ఆయిల్ సార్డిన్ క్యాచ్ విషయంలో తూర్పు తీరం వెనకబడింది.

మొత్తం 788 సముద్ర చేప జాతులు ఈసారి భారత తీరంలో అడుగుపెట్టాయి, తమిళనాడు తీరం వెంబడి గరిష్ట సంఖ్యలో ఉత్పత్తి అయ్యాయి. తరువాత స్థానంలో కేరళ మరియు మహారాష్ట్ర ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఉత్పత్తి తగ్గుతూ వస్తున్న ఇండియన్ ఆయిల్ సార్డిన్ ఈసారి సముద్ర మత్స్య వనరుల జాబితాలో అగ్రస్థానంలో నిలవడం విశేషం. 3.37 లక్షల టన్నుల (మొత్తం ల్యాండింగ్లలో 8.8 శాతం) ఉత్పత్తి సాధించింది. దేశవ్యాప్తంగా 38 శాతం పెరిగింది . కేరళకు శుభవార్త ఏమిటంటే, ఆయిల్ సార్డిన్ ల్యాండింగ్ 2016 లో క్యాచ్‌తో పోలిస్తే రాష్ట్రంలో 176 శాతం భారీ పెరుగుదలను నమోదు చేసింది.

అఖిల భారత స్థాయిలో, హిల్సా షాడ్, థ్రెడ్ ఫిన్ బ్రీమ్స్ మరియు ట్యూనా యొక్క ఉత్పత్తి ఈ ఏడాది పడిపోయింది. పశ్చిమ బెంగాల్, కర్ణాటక, గోవా మరియు మహారాష్ట్రలలో మాకేరెల్ గణనీయంగా పెరుగుదల నమోదైందని సిఎంఎఫ్ఆర్ఐ తెలిపింది.

2017 చివరిలో తాకిన ఓఖి తుఫాను కేరళ, తమిళనాడు సముద్ర మత్స్య రంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది.

విపత్తు కారణంగా ఇరు రాష్ట్రాల్లో సుమారు 35,000 టన్నుల చేపల ఉత్పత్తి పడిపోయింది. గత సంవత్సరంతో పోల్చితే, తుఫాను కారణంగా 57% ఫిషింగ్ ప్రయత్నాలు తగ్గాయి. ఇది గత ఏడాది

డిసెంబర్‌లో తీవ్ర నష్టాలకు కారణమైంది. ఓఖీ తుఫాను కారణంగా ఉత్పత్తి మార్కెట్లో రూ .585 కోట్లు, రిటైల్ స్థాయిలో రూ .821 కోట్లు ఆర్థిక నష్టాలు మిగిల్చింది.

అయినా సిఎంఎఫ్ఆర్ఐ డైరెక్టర్ ఎ గోపాలకృష్ణన్ చెప్పిన దాని ప్రకారం ప్రస్తుత సముద్ర చేపల ఉత్పత్తిలో భారతదేశంలోనే అత్యధికం. చరిత్రలోనే ఇది రెండోసారి.

సముద్ర చేపల ఉత్పత్తిలో పెరుగుదల ఆశాజనక ధోరణి ఉంది. మరియు అనేక తీర రాష్ట్రాలలో కొన్ని కొత్త కొత్త వనరులు లభించాయి. మత్స్య సంపద అభివృద్ధి చెందుతున్నాయని గమనించవచ్చున్నారు.

"ల్యాండింగ్ డేటా మినిమమ్ లీగల్ సైజ్ (ఎంఎల్ఎస్) వంటి ఇటీవలి ఫిషింగ్ నిబంధనలు మరియు సిఎమ్ఎఫ్ఆర్ఐ సూచించిన ఇతర నియంత్రణ చర్యలు కేరళ మరియు ఇతర తీర రాష్ట్రాలు తమ మత్స్య సంపదను మెరుగుపర్చడానికి బాగా సహాయపడ్డాయి" అని ఆయన చెప్పారు.

# విశ్లేషణ: ఈక్వెడార్ రొయ్యల ఎగుమతుల్లో ముందడుగు



ఏప్రిల్ నుండి ఈక్వెడార్ రొయ్యల ఎగుమతి గణాంకాలను చూస్తే. రికార్డు సంఖ్యలో నమోదయ్యాయి. 106 మిలియన్ పౌండ్లను జోడించినట్లు డేటా సూచిస్తుంది; ఇది డిసెంబర్ 2017 లో చేరుకున్న రికార్డు కంటే 14 మిలియన్ పౌండ్లు ఎక్కువ.

ఏడాది క్రితం పోలిస్తే ఆసియాకు ఎగుమతులు కూడా రికార్డు స్థాయికి చేరుకున్నాయి–ఏప్రిల్‌లో 70 మిలియన్ పౌండ్ల మార్కును దాటాయి. ఇది 25 మిలియన్ పౌండ్ల పెరుగుదలకు సమానం.

మార్చితో పోల్చితే ఏప్రిల్‌లో యు.ఎస్. కు కూడా ఎగుమతులు పెరిగాయి. యు.ఎస్. కు గత మూడేళ్ళలో ఎగుమతులు మొదటి నెలల్లో 50 మిలియన్ పౌండ్ల వద్ద స్థిరంగా కనిపిస్తోంది.

ముగింపు, ఈక్వెడార్ ఎగుమతులు ఆసియాకు ఎగుమతుల్లో కనిపించే ఏకైక గణనీయమైన పెరుగుదలతో రికార్డు స్థాయికి చేరుకున్నాయి.

- www.seafoodnews.com

www.mpeda.gov.in

# There's no seafood as Irresistble as Indian Seafood

From the sparkling Indian seas comes the finest seafood in the world. Enjoy it in abundance throughout the year.

*You haven't tasted the best seafood, if you haven't tasted Indian seafood.*



The Marine Products Export Development Authority
(Ministry of Commerce & Industry, Government of India)
MPEDA House, Panampilly Avenue, Kochi - 682 036, Kerala, India
Phone: +91 484 2311979 Fax: +91 484 2313361 E-mail: ho@mpeda.gov.in